RNI NO .TGTEL/25/A4366

ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతుంటే ఫేక్ యూనివర్సిటీలతో అడ్మిషన్స్ చేస్తున్న ఫేక్ కన్సల్టెన్సీలు





# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక



**విలేకరులు కావలెను**

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో పని చేయుటకు నియోజకవర్గాలవారీగా విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387


PUBLISHED: TELANGANA | సంపుటి : 01 | సంచిక :58 | సోమవారం 02 ఫిబ్రవరి 2026 | ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ | పేజీలు: 08 | వెల :05/-

# కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తూ నవజ్యోత్ కౌర్ సిద్ధూ సంచలన ప్రకటన




న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): పంజాబ్ రాజకీయాల్లో పెను సంచలనం చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నవజ్యోత్ కౌర్ సిద్ధూ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అమరీందర్ సింగ్ రాజా వారింగ్‌ను లక్ష్యంగా చేసుకుని (ట్విట్టర్) వేదికగా విరుచుకుపడ్డారు. రాజా వారింగ్‌ను "అత్యంత భయంకరమైన, అసమర్థుడైన, అవినీతిపరుడైన" అధ్యక్షుడిగా ఆమె అభివర్ణించారు. గత ఏడాది డిసెంబర్‌లో "ముఖ్యమంత్రి పదవి కోసం రూ. 500 కోట్ల సూట్‌కేసు అవసరం" అనే వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఆమె, ఇప్పుడు ఏకంగా రాజీనామా నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

రాజా వారింగ్ తన స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని ఆమ్ ఆద్మీ పార్టీ కి అమ్ముకున్నారని నవజ్యోత్ కౌర్ తీవ్ర ఆరోపణలు చేశారు. జైలు శిక్ష నుంచి తప్పించుకోవడానికి ఆయన పంజాబ్ ముఖ్యమంత్రితో లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారని, ఆ క్రమంలోనే కాంగ్రెస్‌ను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. తనను నవజ్యోత్ సింగ్ సిద్ధూను రాజకీయంగా దెబ్బతీయడానికి వారింగ్ కుట్రలు చేస్తున్నారని, గత ఎన్నికల్లో సిద్ధూ ఓటమికి సహకరించిన నేతలకు పార్టీలో పెద్ద పదవులను కట్టబెట్టి ప్రోత్సహిస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. పార్టీలో సమర్థులైన నాయకులకు చోటు లేదని, అందుకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డికి అరుదైన గౌరవం.. భారత్ నుంచి ఒక్కరే




న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అరుదైన గౌరవం లభించింది. హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ నిర్వహించే తొలి ఏఐ సదస్సుకు చీఫ్ గెస్ట్‌గా హాజరై ప్రసంగించాలని రేవంత్‌రెడ్డికి ఆహ్వానం అందింది. ఈ సదస్సుకు భారత్ నుంచి ఆయనకొక్కరికే ఆహ్వానం అందడం విశేషం. మరోవైపు అమెరికా పర్యటనలో భాగంగా హార్వర్డ్ యూనివర్సిటీలో తన చివరి రోజున సీఎం రేవంత్‌రెడ్డి వివిధ అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో పాటు యూనివర్సిటీలోని పలు పాఠశాలల విద్యార్థులు, ఎంఐటీ, కొలంబియా వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లకు చెందిన విద్యార్థులు, పూర్వవిద్యార్థులతో సమావేశం అయ్యారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా గంజాయి స్వాధీనం




## భారీ విస్ఫోటనం.. ఆక్సిజన్ సిలిండర్ పేలి ఇద్దరు మృతి




## అమెరికాతో యుద్ధం.. ఇరాన్ కీలక వ్యాఖ్యలు




## ఏపీలో అమానవీయ ఘటన.. బాలికపై తండ్రి, మేనమామ అత్యాచారం




## ఒక్కసారిగా మారిన వాతావరణం.. భారీ వడగళ్ల వాన బీభత్సం




## అంబటి రాంబాబుకు మరో షాక్..ఏకంగా 3 కేసులు




## సమస్యలు చక్కదిద్దే ప్రయత్నం ఒక్కటి కూడా లేదు -ఖర్గే విమర్శలు






# బడ్జెట్ తర్వాత సామాన్యులకు ఊరట ధరల మార్పుల ఎఫెక్ట్

- ⇨దిగుమతి సుంకాల తగ్గింపు ప్రభావం.. చవక కానున్న వస్తువులు
- ⇨మెడికల్ రంగానికి శుభవార్త.. డ్రగ్స్, మెడిసిన్స్ ధరల తగ్గింపు
- ⇨టెక్నాలజీ వస్తువులు చవక.. స్మార్ట్‌ఫోన్లు, ఈవీ బ్యాటరీలపై లాభం
- ⇨విమాన రంగానికి ఊరట.. ఎయిర్‌క్రాఫ్ట్ పార్ట్స్ ధరల తగ్గింపు
- ⇨గ్రీన్ ఎనర్జీకి బూస్ట్.. సోలార్, లిథియం ఉత్పత్తులకు లాభం
- ⇨లగ్జరీ, హానికర వస్తువులపై భారం.. ధరల పెరుగుదల
- ⇨టాక్స్ మార్పుల ప్రభావం.. పెట్టుబడులు, ట్రేడింగ్‌పై కొత్త భారాలు

మిగతాది 2 లో

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్)

కేంద్ర ప్రభుత్వం ఆదివారం రోజు వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈసారి ఇన్‌కంటాక్స్ గురించి పెద్దగా ఎలాంటి ప్రకటనలు లేవు. దీంతో మధ్యతరగతి వర్గం, టాక్స్ పేయర్లు, వేతన జీవులు ఒక రకంగా నిరాశ చెందారని చెప్పొచ్చు. టాక్స్ రేట్లు ఇంకా తగ్గుతాయని చూస్తే నిరాశే ఎదురైంది. అయితే ఇదే సమయంలో సామాన్యులు, మధ్యతరగతి వర్గం.. మరో అంశంపై దృష్టి సారిస్తుంటుంది. ప్రభుత్వం వేటిపై దిగుమతి సుంకాల్ని తగ్గిస్తుందని చూస్తుంటారు. అంటే దిగుమతి సుంకాల్ని తగ్గిస్తే వాటి ధరలు దిగొస్తాయని చెప్పొచ్చు. గతంలో 2024 బడ్జెట్‌లో బంగారం, వెండిపై కస్టమ్స్ డ్యూటీ తగ్గించగా.. వెంటనే బంగారం, వెండి ధరలు దిగొచ్చాయి. ఇప్పుడు కూడా దిగుమతి సుంకాలకు సంబంధించి కొన్ని ప్రకటనలు చేశారు. దీంతో ధరలు తగ్గేవి ఏంటో చూద్దాం.

## ఒంగోలు ఐఐఐటీలో కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళన




న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ఒంగోలు ఐఐఐటీ క్యాంపస్‌ను కనిగిరికి తరలించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనపై విద్యార్థులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా తరగతులను బహిష్కరించి, శాంతియుత మార్గంలో విద్యార్థులు తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. శనివారం నాటికి తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేశారు.

## చిల్లర కష్టాలకు చెక్.. అందుబాటులోకి రానున్న హైబ్రిడ్ ఏటీఎంలు!




న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): దేశవ్యాప్తంగా సామాన్యుల చిల్లర కష్టాలను తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. త్వరలోనే దేశవ్యాప్తంగా 'హైబ్రిడ్ ఏటీఎంలను ప్రవేశ పెట్టేందుకు కసరత్తు ప్రారంభం అయింది. ఈ వినూత్న యంత్రాల ద్వారా రూ.500 వంటి పెద్ద నోట్లను డిపాజిట్ చేసి, వాటికి బదులుగా రూ.10, రూ.20, రూ.50 నోట్లతో పాటు నాణేలను కూడా పొందవచ్చు.

## కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా.. ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం




న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): విధి నిర్వహణలో అసాధారణ తెగువ ప్రదర్శించి అసువులు బాసిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో సౌమ్య భౌతికకాయానికి మంత్రి జూపల్లి కృష్ణారావు నివాళులర్పించారు. అనంతరం సౌమ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. సౌమ్య లేని లోటు భర్తీ చేయలేనిదని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు.

రూ.కోటి ఎక్స్‌గ్రేషియా..అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సౌమ్య కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇస్తామని, సౌమ్య తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని, సౌమ్య సర్వీస్ కాలం అంటే రిటైర్మెంట్ వయసు వరకూ వేతనం చెల్లిస్తామని ప్రకటించారు. విధి నిర్వహణలో ఆమె చూపిన తెగువ, నిబద్ధత స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు ఒక్కరోజు వేతనాన్ని సౌమ్య కుంటుంబ సభ్యులకు ఇవ్వాలని నిర్ణయం తీసుకొని, తమ సహచరిని కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయం అని అన్నారు.

## ఎవరినీ వదలం.. కేసులు వేస్తాం టీడీపీ నేతలకు సజ్జల స్ట్రాంగ్ వార్నింగ్




న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ఏపీ సీఎం చంద్రబాబు పై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో శనివారం మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి జరిగిన విషయం తెలిసిందే. అయితే సీఎంపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడంతో పోలీసులు అంబటిని అదుపులోకి తీసుకుని గుంటూరు జిల్లా నల్లపాడు పోలీస్ స్టేషన్ కు తరలించారు.

అంబటిపై హత్యాయత్నం జరిగింది...

దీంతో అంబటికి వైసీపీ నేతలు సంఘీభావం తెలిపారు. అంబటి రాంబాబు ఫ్యామిలీని వైసీపీ నేతలు సజ్జల, విడుదల రజినీతో పాటు పలువురు నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అంబటి ఇంటిపై ఐదు గంటల పాటు దాడి జరిగిందని ఆరోపించారు. జరిగిన ఘటనను అందరూ చూశారన్నారు. అంబటి అరెస్ట్ తర్వాత సైతం దాడి జరిగిందని తెలిపారు. అధికారం ఇస్తే కూటమి నాయకులు ఇలానే చేస్తారా అని ప్రశ్నించారు. ప్రత్యర్థులనే కాదు ప్రజలను కూడా వేధిస్తున్నారని మండిపడ్డారు. శనివారం అంబటి ఇంటి దగ్గర జరిగిన ఘటనకు మూలకారణం ఏంటి అని ప్రశ్నించారు. తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని చంద్రబాబునే ఆరోపించారని, కానీ అది అబద్ధమని దేశంలోని ప్రముఖ ల్యాబ్‌లు తేల్చాయన్నారు.

## అంబటి రాంబాబుకు మరో షాక్..ఏకంగా 3 కేసులు

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): అర్ధరాత్రి అంబటి రాంబాబు ఇంటి వద్ద హైడ్రామా చోటు చేసుకుంది. గుంటూరులోని ఆయన నివాసం వద్ద అంబటి రాంబాబును అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను అంబటిని అరెస్ట్ చేశారు. అరెస్ట్ సమయంలో అంబటి రాంబాబుపై దాడికి టీడీపీ నేతలు యత్నం చేశారు. ఇక మాజీ మంత్రి అంబటి రాంబాబును అరెస్ట్ చేసిన తర్వాత టీడీపీ శ్రేణులు మరింత రెచ్చిపోయారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటి వద్ద కార్లను తగలబెట్టారు.

అంబటిపై మూడు కేసులు

అరెస్ట్ అయిన అంబటి రాంబాబుకు మరో షాక్ తగిలింది. అతనిపై మూడు కేసులు పోలీసులు నమోదు చేశారట. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు, పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించినందుకు గాను అంబటి రాంబాబుపై మూడు కేసులు నమోదు అయ్యాయి. నిన్న గుంటూరులో జరిగిన ఘటనపై పిల్లి మాణిక్యరావు ఫిర్యాదు నేపథ్యంలో నల్లపాడు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. అలాగే రోడ్డుపై కారు పార్కు చేయొద్దన్నందుకు దురుసుగా ప్రవర్తించారని ఎస్ఐ రామకృష్ణ ఫిర్యాదు నేపథ్యంలో మరో కేసు కూడా నమోదు అయింది. అటు చంద్రబాబు నాయుడును ఉద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని పల్నాడులో మరో టీడీపీ నేత ఫిర్యాదు చేశారు. ఇలా మొత్తం మూడు కేసులు అంబటి రాంబాబుపై నమోదు అయ్యాయి.

## సమస్యలు చక్కదిద్దే ప్రయత్నం ఒక్కటి కూడా లేదు: ఖర్గే విమర్శలు

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ దారి తప్పిందని విమర్శించారు. యూపీఏ హయాంలో 7.5%గా ఉన్నఉత్పాదకత వృద్ధి ఇప్పుడు 3.5%కి పతనమైందని మండిపడ్డారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 92కి దిగజారిందని గుర్తుచేశారు. పెరుగుతున్న ఆర్థిక గందరగోళంపై కేంద్రానికి పట్టింపు లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సమస్యలు చక్కదిద్దే దిశగా ఒక్క గట్టి ప్రయత్నం కూడా లేదని మల్లికార్జున ఖర్గే సీరియస్ అయ్యారు. కేంద్ర బడ్జెట్ ఫ్రీ ఫాల్‌లో ఉన్న ఆర్థిక సూచికలకు నిజమైన పరిష్కారాలు అందిస్తుందా అని ఆయన ప్రశ్నించారు. గడిచిన 12 ఏళ్లుగా బీజేపీనే అధికారంలో ఉందని, ఇకపై లెగసీ సాకుతో తప్పించుకోలేదని ఖర్గే అన్నారు. ఎన్డీయే సర్కారే ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిందని, యూపీఏ పాలనలో తయారీ రంగం వృద్ధి 7.4% ఉండగా, ఎన్డీఏ పాలనలో 3.54%కి పడిపోయిందని ఆయన పేర్కొన్నారు.


## కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా.. ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం

మొదటి పేజీ తరువాయి

నేరస్థులకు హెచ్చరిక..ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది భద్రత ప్రభుత్వ కర్తవ్యమని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల జోలికి వచ్చే దుండగుల వెన్ను వణికించేలా అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆయుధాలు ఇచ్చే నిర్ణయం తమ ప్రభుత్వ పరిశీలనలో ఉందని, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల ముఠాల పట్ల మరింత కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి రెండు నిముషాల మౌనం పాటించి, ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ ఖురేషి, ఎక్సైజ్ శాఖ అధికారుల సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ తర్వాత సామాన్యులకు ఊరట.. ధరల మార్పుల ఎఫెక్ట్

మొదటి పేజీ తరువాయి




ఈసారి క్యాన్సర్ రోగులు ఉపయోగించే .. 17 రకాల ఔషధాలపై దిగుమతి సుంకం తగ్గించగా.. వీటి ధరలు తగ్గనున్నాయి. పౌర విమానాల విడిభాగాలపైనా పన్ను తగ్గించగా.. వీటి ధరలు దిగిరానున్నాయి. ఈవీ బ్యాటరీలు సహా స్మార్ట్ ఫోన్ దిగుమతులపైనా సుంకం తగ్గించగా.. వీటి రేట్లు దిగిరానున్నాయి. సోలార్ గ్లాస్ తయారీ వస్తువులపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ మినహాయింపు కల్పించింది. షూ అప్పర్ ఎగుమతుల కోసం.. దీనికి అవసరమైన మెటీరియల్ దిగుమతులపై డ్యూటీ ఫ్రీ చేశారు. క్యాపిటల్ గూడ్స్, క్రిటికల్ మినరల్స్‌పైనా బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగించారు.

వీటికి అదనంగా.. విదేశీ చదువులు, వైద్యంపై టీడీఎస్ 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించారు. విదేశీ టూర్ ప్యాకేజీలపైనా మూలం వద్ద పన్ను వసూలు- టీసీఎస్ టాక్స్ తగ్గించగా.. ఇది కూడా చవకగా మారనుంది. ఇదే సమయంలో పొగాకు సహా విదేశీ మద్యం వంటి వాటి ధరలు పెరగనున్నాయి.

ధరలు తగ్గేవి ఇవే: క్యాన్సర్ డ్రగ్స్ ,డయాబెటిస్ మెడికేషన్స్ ,లెదర్ ప్రొడక్ట్స్ (తోలు ఉత్పత్తులు- ఫుట్‌వేర్ వంటివి) ,స్మార్ట్ ఫోన్స్ ,సీఫుడ్ ,ఈవీ బ్యాటరీలు ,స్పోర్ట్స్ ఎక్విప్‌మెంట్ ,సోలార్ ప్యానెల్స్ ,మైక్రోవేవ్ ఓవెన్స్ ,లిథియం బ్యాటరీ కాంపోనెంట్స్, ఎయిర్‌క్రాఫ్ట్ పార్ట్స్

ధరలు పెరిగేవి: లగ్జరీ వాచ్‌లు, విదేశీ మద్యం ఆల్కహాల్, పొగాకు ఉత్పత్తులు, సిగరెట్, పాన్ మసాలా

వీటిపై ఫిబ్రవరి 1 ఇటీవల 40 శాతానికి పెంచిన జీఎస్టీ, సెస్ అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇవి ఖరీదైనవిగా మారనున్నాయి.

స్టాక్ ఆప్షన్స్, ఫ్యూచర్స్ ఆప్షన్ ట్రేడింగ్‌కు సంబంధించి.. సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ టాక్స్ 0.02 శాతం నుంచి 0.05 శాతానికి పెరిగింది. ఇన్‌కం టాక్స్ వివరాల్ని తప్పుగా వెల్లడిస్తే.. చెల్లించాల్సిన పన్నుపై 100 శాతం జరిమానా పడుతుంది.

వెల్లడించని చరాస్థులపై జరిమానా పడుతుంది. బ్రూవింగ్, వెండింగ్ మెషీన్లు, కాఫీ రోస్టింగ్ వంటివి ఖరీదైనవిగా మారతాయి. కొన్ని రకాల ఎరువులపై దిగుమతి సుంకాలు తొలగించగా.. వీటి ధరలు పెరగొచ్చు.

## ఎవరినీ వదలం.. కేసులు వేస్తాం: టీడీపీ నేతలకు సజ్జల స్ట్రాంగ్ వార్నింగ్

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ఏపీ సీఎం చంద్రబాబు పై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో శనివారం మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి జరిగిన విషయం తెలిసిందే. అయితే సీఎంపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడంతో పోలీసులు అంబటిని అదుపులోకి తీసుకుని గుంటూరు జిల్లా నల్లపాడు పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రస్తుతం అంబటి రాంబాబును ఈ పీఎస్ నుంచి తరలించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేశారు.

అంబటిపై హత్యాయత్నం జరిగింది...

దీంతో అంబటికి వైసీపీ నేతలు సంఘీభావం తెలిపారు. అంబటి రాంబాబు ఫ్యామిలీని వైసీపీ నేతలు సజ్జల, విడుదల రజినీతో పాటు పలువురు నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అంబటి ఇంటిపై ఐదు గంటల పాటు దాడి జరిగిందని ఆరోపించారు. జరిగిన ఘటనను అందరూ చూశారన్నారు. అంబటి అరెస్ట్ తర్వాత సైతం దాడి జరిగిందని తెలిపారు. అధికారం ఇస్తే కూటమి నాయకులు ఇలానే చేస్తారా అని ప్రశ్నించారు. ప్రత్యర్థులనే కాదు ప్రజలను కూడా వేధిస్తున్నారని మండిపడ్డారు. శనివారం అంబటి ఇంటి దగ్గర జరిగిన ఘటనకు మూలకారణం ఏంటి అని ప్రశ్నించారు. తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని చంద్రబాబునే ఆరోపించారని, కానీ అది అబద్ధమని దేశంలోని ప్రముఖ ల్యాబ్‌లు తేల్చాయన్నారు. దీనిపై చంద్రబాబు ఇప్పటివరకూ మాట్లాడలేదని చెప్పారు. లడ్డూ కల్తీ నిజం అంటూ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో బ్యానర్లు పెట్టారన్నారు. పోలీసుల సమక్షంలోనే అంబటిపై దాడి జరిగిందని ఆరోపణలు చేశారు. దాడికి ముందు తమ ఫోన్లకు పోలీసులు రిప్లై ఇవ్వలేదన్నారు. అంబటిపై హత్యాయత్నం జరిగిందని చెప్పారు. ఎవర్నీ వదలమని, అందరిపైనా కేసులు వేస్తామని సజ్జల హెచ్చరించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి అరుదైన గౌరవం.. భారత్ నుంచి ఒక్కరే

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అరుదైన గౌరవం లభించింది. హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ నిర్వహించే తొలి ఏఐ సదస్సుకు చీఫ్ గెస్ట్‌గా హాజరై ప్రసంగించాలని రేవంత్‌రెడ్డికి ఆహ్వానం అందింది. ఈ సదస్సుకు భారత్ నుంచి ఆయనకొక్కరికే ఆహ్వానం అందడం విశేషం. మరోవైపు అమెరికా పర్యటనలో భాగంగా హార్వర్డ్ యూనివర్సిటీలో తన చివరి రోజున సీఎం రేవంత్‌రెడ్డి వివిధ అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో పాటు యూనివర్సిటీలోని పలు పాఠశాలల విద్యార్థులు, ఎంఐటీ, కొలంబియా వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లకు చెందిన విద్యార్థులు, పూర్వవిద్యార్థులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నాయకత్వం, విజయాల సాధన, ఆర్థికాభివృద్ధి, అభివృద్ధి నమూనాలు, స్థిరత్వం, పర్యావరణ పరిరక్షణ, రైతు సంక్షేమం, మహిళలు-యువత సాధికారత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

సోమవారం తెల్లవారుజామున సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు రానున్నారు. సోమవారం హైదరాబాద్‌లో సీపీఐ ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ అమరవీరుల సంస్మరణ కార్యక్రమానికి హాజరుకానున్న ఆయన.. అదేరోజున వీలునుబట్టి మంత్రులు, పార్టీ ముఖ్యనేతలతో సమావేశం అవుతారని తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల గురించి చర్చిస్తారని సమాచారం.

## కేసీఆర్ ఏమైనా దైవాంశసంభూతుడా?.. బీఆర్ఎస్ నిరసనలపై ఆది శ్రీనివాస్ ఫైర్

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్?ను సిట్ అధికారులు విచారణకు పిలిచిన నేపథ్యంలో బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునివ్వడంపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. కేసీఆర్ ను విచారణకు పిలిస్తే బీఆర్ఎస్ నాయకులు గగ్గోలు పెడుతున్నారని, ఎందుకు కేసీఆర్?ను పిలవొద్దని ప్రశ్నించారు. కేసీఆర్ ఏమైనా దైవాంశసంభూతుడా? మానవాతీతుడా? మహాత్ముడా? అని నిలదీశారు. తప్పు చేస్తే ఎంతటి వారైనా చట్టం ముందు నిలబడాల్సిందేనని, శిబుసోరేన్, జయలలిత, లాలూ ప్రసాద్ యాదవ్, యడియూరప్ప లాంటి వారు జైళ్లకు వెళ్లడం బీఆర్ఎస్ కు కనిపించలేదా అని ప్రశ్నించారు.

ఇప్పుడు సన్నాయి నొక్కులా?:

అమరవీరుల త్యాగాల ఫలితం త్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణను నీచపనులతో భ్రష్టు పట్టించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసినందుకు కేసీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దుర్మార్గపు పనులు చేసిన ముఠాకు నాయక్నుడ కేసీఆర్ అని ఆయనను విచారణకు పిలిస్తే హడావుడి చేస్తారా? ప్రభుత్వాలు ట్యాపింగ్ చేయడం సహజమని ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని దుయ్యబట్టారు. ప్రజాప్రతినిధులు, ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, జడ్జీల ఫోన్లు ట్యాప్ చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందంటే మాపైనే విమర్శలు చేశారని కానీ ఇప్పుడు కల్వకుంట్ల కవితనే స్వయంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెబుతున్నారన్నారు.

తెలంగాణ ఆత్మగౌరవంతో మీకేం సబంధం?:

బీఆర్ఎస్ హాయంలో అనేక అక్రమాలు జరిగాయని వాటిపైన విచారణలు జరుగుతున్నాయని చెప్పారు. కేసీఆర్ ను టచ్ చేస్తే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేసినట్లేనని మాట్లాడుతున్నారు. తెలంగాణ అంటే అమరవీరుల త్యాగాల ఫలితం అని తెలంగాణ ఆత్మగౌరవం అంటూ మీరెందుకు ముడిపెట్టుకుంటున్నారని దుయ్యబట్టారు. మీ పార్టీ పేరు నుంచే తెలంగాణను తీసేసినప్పుడే తెలంగాణతో మీకు పేగు బంధం తెగిపోయిందని విమర్శించారు. తెలంగాణకు మీరు చేసిందేమి లేదని పదేళ్లు పాలించి ఈ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని విచారణ జరిపి వివరాలు రాబట్టాల్సిందేనన్నారు.


## ఒంగోలు ఐఐఐటీలో కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళన

మొదటి పేజీ తరువాయి

ఆదివారం కూడా క్యాంపస్ వెలుపల బైఠాయించిన విద్యార్థులు "కనిగిరి వద్దు - ఒంగోలే ముద్దు" అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఒంగోలులో ఇప్పటికే 50 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, నూజివీడు వంటి ప్రతిష్టాత్మక క్యాంపస్ కంటే ఇది 10 ఎకరాలు అదనమని వారు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు.

అన్ని వసతులు ఉన్న నగర ప్రాంతాన్ని వదిలి, మారుమూల ప్రాంతానికి తరలించడం వల్ల తమ విద్యాభ్యాసం, భవిష్యత్తు అవకాశాలు దెబ్బతింటాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొంత భవనం లేక ఇప్పటికే అద్దె ప్రాంగణాల్లో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటున్నారు. ఇప్పుడు ఏకంగా నగరాన్నే మార్చడం సరికాదని వారు వాదిస్తున్నారు. కూటమి ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని కనిగిరికి ఒంగోలు ఐఐఐటీ తరలింపు ప్రతిపాదనను విరమించుకోవాలని కోరుతున్నారు. ఒంగోలులోనే శాశ్వత భవన నిర్మాణ పనులు ప్రారంభించాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల ఆందోళనకు తల్లిదండ్రులు, స్థానిక ప్రజల నుంచి కూడా పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. ప్రభుత్వం స్పందించే వరకు ఈ పోరాటం ఆపే ప్రసక్తి లేదని విద్యార్థులు స్పష్టం చేశారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా గంజాయి స్వాధీనం



న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): కౌలాలంపూర్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఓ ప్రయాణికుడి వద్ద 3.5 కిలోల గంజాయిని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎయిర్‌పోర్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ అధికారులు శనివారం అర్ధరాత్రి సుమారు 12.30 గంటల సమయంలో వీఏ-198 విమానంలో వచ్చిన ఓ భారతీయ ప్రయాణికుడిని అనుమానంతో అదుపులోకి తీసుకున్నారు. గుజరాత్ రాష్ట్రానికి చెందిన బారియా హేమాంగ్‌కుమార్ మంగాభాయ్ అనే ప్రయాణికుడి చెక్-ఇన్ లగేజీని పరిశీలించగా, అందులో సుమారు 3.5 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి ఉన్నట్లు గుర్తించారు. అధికారులు వెంటనే గంజాయిని స్వాధీనం చేసుకుని, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని ఆదివారం మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చనున్నట్లు అధికారులు తెలిపారు. కాగా, శుక్రవారం కూడా విమానాశ్రయంలో భారీ మొత్తంలో గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

## భారీ విస్ఫోటనం.. ఆక్సిజన్ సిలిండర్ పేలి ఇద్దరు మృతి

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ఇండస్ట్రియల్ ఏరియాలో ఆక్సిజన్ సిలిండర్ పేలి ఇద్దరు వ్యక్తులు స్పాట్ లోనే ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ ఘటన శనివారం అర్ధరాత్రి రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని విశ్వకర్మ ఇండస్ట్రియల్ ఏరియా లో జరిగింది. ఒక ఆక్సిజన్ బాటిలింగ్ ప్లాంట్‌లో సిలిండర్లు నింపుతున్న సమయంలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో ఫ్యాక్టరీ మేనేజర్ వినోద్ గుప్తా (45)తో పాటు మున్నా రాయ్ అనే కార్మికుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో కార్మికుడు తీవ్రంగా గాయపడటంతో వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పేలుడు తీవ్రతకు ఫ్యాక్టరీ రేకుల షెడ్డు గాలిలోకి ఎగిరి పోవడమే కాకుండా, పక్కనే ఉన్న గోడ పూర్తిగా కూలిపోయింది.

ఈ విస్ఫోటనం ధాటికి కొన్ని కిలోమీటర్ల మేర భూమి కంపించినట్లు అనిపించిందని, సమీపంలోని ఇళ్ల కిటికీ అద్దాలు పగిలిపోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక, సివిల్ డిఫెన్స్ బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ బృందాలు పేలుడుకు గల కారణాలపై నమూనాలను సేకరించాయి. ఫ్యాక్టరీలో సరైన భద్రతా ప్రమాణాలు పాటించలేదని ప్రాథమికంగా భావిస్తున్న పోలీసులు, యాజమాన్యంపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయి విచారణ జరుపుతున్నారు.

## అమెరికాతో యుద్ధం.. ఇరాన్ కీలక వ్యాఖ్యలు

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): అమెరికా ఇరాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. టెహ్రాన్ ఆర్థిక ఇబ్బందులను ఉపయోగించుకుని ఇజ్రాయెల్, అమెరికా, యూరప్ నాయకులు అశాంతిని రేకెత్తిస్తున్నారని అన్నారు. అమెరికాతో తాము యుద్ధం కోరుకోవడంలేదని స్పష్టం చేశారు. ఇరాన్ ప్రజలను రెచ్చగొట్టి దేశాన్ని ముక్కలు చేయడానికి ప్రయత్నించారని, ఇప్పటికీ ప్రయత్నిస్తున్నారని అన్నారు.

ఇరాన్ లో జరిగిన నిరసణలు సామాజిక నిరసనలు మాత్రమే కావని అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. అమెరికాతో యుద్ధం కోరుకోవడంలేదని ఇరాన్ కు గానీ, అమెరికాకు గానీ సంఘర్షణలు ప్రయోజనకరం కాదని చెప్పారు. ఇదిలా ఉంటే ఇటీవల ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్ తమతో చర్చలకు వచ్చిందని అన్నారు. ఏదైనా ఒప్పందం జరుగుతుందో లేదో చూడాలని.. మొత్తంగా ఏదో జరుగుతుందని వ్యాఖ్యానించారు. దీంతో ఇరు దేశాల మధ్యల పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఏపీలో అమానవీయ ఘటన.. బాలికపై తండ్రి, మేనమామ అత్యాచారం

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ఏపీలో అమానవీయ ఘటన చోటు చేసుకుంది. మైనర్ బాలికపై కన్నతండ్రి, మేనమామ అత్యాచారానికి పాల్పడ్డారు. దీంతో ఆ బాలిక గర్భం దాల్చగా విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. కదిరి నియోజకవర్గంలోని ఓ గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఓ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బాలిక అనారోగ్యంతో బాధపడుతుండగా ఉపాధ్యాయురాలికి అనుమానం వచ్చింది. బాలికను ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించగా ప్రెగ్నెన్సీ విషయం బయటపడింది. టీచర్ బాలికను ప్రశ్నించడంతో సెలవులకు ఇంటికి వెళ్లిన సమయంలో తండ్రి, మేనమామ తనపై లైంగిక దాడికి పాల్పడినట్టు చెప్పింది. స్థానికంగా కలకలం రేపిన ఈ ఘటనపై జిల్లా అధికారి విచారణ జరిపినట్టు సమాచారం.

## కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తూ నవజ్యోత్ కౌర్ సిద్ధూ సంచలన ప్రకటన



న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): పంజాబ్ రాజకీయాల్లో పెను సంచలనం చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నవజ్యోత్ కౌర్ సిద్ధూ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అమరీందర్ సింగ్ రాజా వారింగ్‌ను లక్ష్యంగా చేసుకుని (ట్విట్టర్) వేదికగా విరుచుకుపడ్డారు. రాజా వారింగ్‌ను "అత్యంత భయంకరమైన, అసమర్థుడైన, అవినీతిపరుడైన" అధ్యక్షుడిగా ఆమె అభివర్ణించారు. గత ఏడాది డిసెంబర్‌లో "ముఖ్యమంత్రి పదవి కోసం రూ. 500 కోట్ల సూట్‌కేసు అవసరం" అనే వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఆమె, ఇప్పుడు ఏకంగా రాజీనామా నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

రాజా వారింగ్ తన స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని ఆమ్ ఆద్మీ పార్టీ కి అమ్ముకున్నారని నవజ్యోత్ కౌర్ తీవ్ర ఆరోపణలు చేశారు. జైలు శిక్ష నుంచి తప్పించుకోవడానికి ఆయన పంజాబ్ ముఖ్యమంత్రితో లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారని, ఆ క్రమంలోనే కాంగ్రెస్‌ను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. తనను నవజ్యోత్ సింగ్ సిద్ధూను రాజకీయంగా దెబ్బతీయడానికి వారింగ్ కుట్రలు చేస్తున్నారని, గత ఎన్నికల్లో సిద్ధూ ఓటమికి సహకరించిన నేతలకు పార్టీలో పెద్ద పదవులను కట్టబెట్టి ప్రోత్సహిస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. పార్టీలో సమర్థులైన నాయకులకు చోటు లేదని, అందుకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

ప్రధాని నరేంద్ర మోడీ పంజాబ్ పర్యటనకు ముందే ఆమె రాజీనామా చేయడం, మోడీ పాలనను, ఆయన హయాంలోని పారదర్శకతను ప్రశంసించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. "మన దేశాధినేత రాష్ట్రానికి ఏదైనా ఇవ్వడానికి వస్తున్నప్పుడు, రాజకీయ దొంగలంతా ఏకమై అడ్డుకుంటున్నారు" అంటూ ప్రతిపక్షాలపై ఆమె మండిపడ్డారు. మోడీని ప్రేమపూర్వకంగా ఆహ్వానించాలని పంజాబ్ ప్రజలను కోరుతూనే, మరోవైపు రాజా వారింగ్ కేవలం 'సోషల్ మీడియా రీల్స్' చేసుకుంటూ నవ్వుల పాలవుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ పరిణామాలు సిద్ధూ దంపతులు తిరిగి తమ పాత పార్టీ అయిన బీజేపీలోకి వెళ్లే అవకాశాలను సూచిస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఒక్కసారిగా మారిన వాతావరణం.. భారీ వడగళ్ల వాన బీభత్సం

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): హర్యానాలోని కర్నాల్ జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అప్పటి వరకు అంతా బాగానే ఉన్నప్పటికీ.. సడెన్‌గా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వడగళ్ల వాన కురిసింది. ఈ అకాల వర్షం కారణంగా జనజీవనం పూర్తిగా స్తంభించి పోవడమే కాకుండా, వీధులన్నీ తెల్లటి వడగళ్లతో నిండిపోయి కశ్మీర్‌ను తలపించాయి. ఈ హఠాత్తు పరిణామంతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోవడంతో ప్రజలు చలితో వణికిపోతున్నారు.

ఈ అకాల వర్షం, వడగళ్లు కర్నాల్ పరిసర ప్రాంతాల్లోని పంటలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ముఖ్యంగా చేతికొచ్చే దశలో ఉన్న గోధుమ, ఆవాలు, శీతాకాలపు కూరగాయల పంటలు వడగళ్ల దెబ్బకు నేలకొరిగి భారీగా దెబ్బతిన్నాయి. దీంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేయడానికి 'గిర్దావరి' నిర్వహించి, నష్టపరిహారం అందించాలని అన్నదాతలు కోరుతున్నారు.

## చిల్లర కష్టాలకు చెక్.. అందుబాటులోకి రానున్న హైబ్రిడ్ ఏటీఎంలు!

మొదటి పేజీ తరువాయి




ప్రస్తుతం సాధారణ ఏటీఎంలలో ఎక్కువగా రూ.500, 200, 100 నోట్లే అందుబాటులో ఉండటం తో సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ముంబై వంటి నగరాల్లో వీటిని పైలట్ ప్రాజెక్టు కింద పరీక్షిస్తుండగా, త్వరలోనే రద్దీగా ఉండే నగర ప్రాంతాలన్నింటిలోనూ వీటిని అందుబాటులోకి తీసుకురానున్నారు.

ఈ ప్రాజెక్టును మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు గాను, చిన్న కరెన్సీ నోట్ల ముద్రణను భారీగా పెంచాలని కేంద్రం త్వరలో ఆర్బీఐ ని కోరనుంది. మార్కెట్‌లో చిన్న నోట్ల కొరత లేకుండా చూడటం ద్వారా రోజువారీ చిన్న చిన్న లావాదేవీలను సులభతరం చేయడమే దీని ప్రధాన ఉద్దేశం గా తెలుస్తుంది.. డిజిటల్ చెల్లింపులు అందుబాటులో ఉన్నప్పటికీ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చిల్లర నగదుకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ హైబ్రిడ్ ఏటీఎంల నెట్‌వర్క్‌ను విస్తరించాలని భారత ప్రభుత్వం యోచిస్తోంది.

# కేసీఆర్‌పై సిట్ విచారణకు నిరసనగా

## స్టేషన్ ఘనపూర్ లో బీఆర్ఎస్ బైక్ ర్యాలీ



తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్,ఫిబ్రవరి 1: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సిట్ విచారణకు నిరసనగా బీఆర్ఎస్ కార్యకర్తలు స్టేషన్ ఘనపూర్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ విగ్రహం నుంచి బస్టాండ్ వరకు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడని అన్నారు. ఆయనపై ఎన్ని ఇబ్బందులు సృష్టించినా ప్రజలు మర్చిపోరని పేర్కొన్నారు. కక్షపూరిత రాజకీయాలతో నోటీసులు జారీ చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్ర చారిత్రాత్మకమని, ప్రజలు మళ్లీ ఆయన నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. పార్టీ మార్పులు చేసే నేతలను ఉద్దేశించి రాజకీయ నైతికత పాటించాలని హితవు పలికారు. మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణాలపాలైన పోరాటంలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని చెప్పారు. అలాంటి నాయకుడిని సిట్ విచారణ పేరుతో ఇబ్బందులకు గురిచేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలకు దిగుతోందని విమర్శించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నెలసరి ఆరోగ్యం (మెనుస్ట్రువల్ హైజీన్)పై ఏడాది క్రితమే పార్లమెంట్ లో గళమెత్తిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

- రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం నెలసరి పరిశుభ్రత ప్రాథమిక హక్కే
- ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో సరైన,నాణ్యమైన, ప్రభావవంతమైన నెలసరి పారిశుధ్యాన్ని పాటించాలి
- అప్పుడే ఆడపిల్లల ఆరోగ్యానికి, మంచి చదువుకు కూడా దోహద పడుతుంది
- నెలసరి పరిశుభ్రతపై సుప్రీంకోర్టు సైతం కీలక తీర్పు
- పాఠశాలల్లోని విద్యార్థినులకు స్కూళ్లలో పర్యావరణ హితమైన శానిటరీ ప్యాడ్స్ ఉచితంగా అందించాలి
- మహిళల ఆరోగ్యానికి సంబంధించిన అంశంలో సుప్రీంకోర్టు వెలువరించిన కీలక తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ,
- అత్యున్నత న్యాయస్థానానికి కృతజ్ఞతలు తెలిపిన -వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

తెలుగు గళం న్యూస్ హన్మకొండ: రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కు, విద్యాహక్కులో భాగంగా..నెలసరి సమయంలో ఆరోగ్యంగా ఉండడం (రుతుక్రమ ఆరోగ్యం) మహిళల ప్రాథమిక హక్కు అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే గత ఏడాది వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్‌లో నెలసరి ఆరోగ్య అంశంపై గళమెత్తారు. బాలికలు, మహిళలు ఎదుర్కొంటున్న నెలసరి సమస్యలను జాతీయ స్థాయిలో ప్రస్తావించి, తగిన విధానాలు తీసుకురావాలని అప్పుడే కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ డా.కడియం కావ్య కోరారు. ఇదే అంశంపై అత్యున్నత న్యాయస్థానం సైతం కీలక తీర్పునిచ్చింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం నెలసరి పరిశుభ్రత ప్రాథమిక హక్కు అని స్పష్టం చేసింది. ఈ క్రమంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, పాఠశాలలకు పలు ఆదేశాలు జారీ చేసింది. పాఠశాలల్లో విద్యార్థినులకు ఉచిత శానిటరీ ప్యాడ్స్ అందించాలని, కనీస పారిశుధ్య సౌకర్యాలు కల్పించాలని సుప్రీంకోర్టు..తాజాగా తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా లక్షలాది బాలికలు సరైన పారిశుధ్య సౌకర్యాలు లేకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, పేద కుటుంబాలకు చెందిన బాలికలు నెలసరి సమయంలో విద్యకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. నెలసరి పరిశుభ్రత కేవలం ఆరోగ్య సమస్య మాత్రమే కాదని, అది మానవ హక్కులు, విద్య, లింగ సమానత్వంతో ముడిపడి ఉన్న అంశమని ఎంపీ స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్--21 ప్రకారం మహిళలకు ఆరోగ్యంగా జీవించే హక్కు ఉందని, అందులో భాగంగానే నెలసరి పరిశుభ్రతను కూడా ప్రాథమిక హక్కుగా పరిగణించాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పరిగణించి, దేశవ్యాప్తంగా సమగ్ర విధానాన్ని అమలు చేయాలని ఎంపీ కోరారు. మహిళా ఉద్యోగులకు ఆఫీసుల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులకు నాణ్యమైన, పర్యావరణ హితమైన శానిటరీ ప్యాడ్స్‌ను ఉచితంగా అందించాలన్నారు. అలాగే ప్రతి విద్యా సంస్థలో ఆఫీసుల్లో శుభ్రమైన టాయిలెట్స్, నీటి సౌకర్యం, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అప్పుడు మాత్రమే బాలికలు నెలసరి సమయంలో భయం లేకుండా పాఠశాలలకు హాజరవుతూ, చదువులో రాణించడంతోపాటు



ఆరోగ్యంగా ఉంటారని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. నెలసరి పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు.

గత పార్లమెంట్ సమావేశాల్లో మహిళల సౌకర్యాలపై లోక్‌సభలో ప్రైవేట్ బిల్లులు ప్రవేశపెట్టిన వరంగల్ ఎంపీ కడియం కావ్య

మహిళల రక్షణ, సౌకర్యాలు, సామాజిక భద్రతను బలోపేతం చేసే దిశగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్ సభలో కీలక ప్రైవేట్ బిల్లులను ప్రవేశపెట్టారు. మూడు దశాబ్దాల తర్వాత తెలంగాణ నుంచి ఒక మహిళా ఎంపీ ఇలాంటి ప్రత్యేక బిల్లులను ప్రవేశపెట్టలేదు, ఇదే మొదటిసారి. ఉద్యోగ రంగంలో నెలసరి సమయంలో మహిళలకు అవసరమైన సౌకర్యాలు, అందుబాటు గదులు, శుభ్రమైన రెస్ట్రూములు, తగిన ఆరోగ్య వసతులు, కల్పించేందుకు చట్టపరమైన నిబంధనలు తప్పనిసరి చేయాలని పార్లమెంట్ బిల్లులో డా. కావ్య ప్రతిపాదించారు. మహిళల ఆరోగ్యం, ఉద్యోగ ఉత్పాదకత, భద్రత దృష్ట్యా ఈ చర్య అత్యంత కీలకమని ఎంపీ స్పష్టం చేశారు. అలాగే నెలసరి సమయంలో మహిళలకు పెయిడ్ లీవ్, విద్యార్థినులకు సెలవు ఇవ్వాలని కూడా ఆ బిల్లులో ఎంపీ డా. కడియం కావ్య ప్రతిపాదించారు. మహిళల ఆరోగ్యానికి సంబంధించిన అంశంలో సుప్రీంకోర్టు వెలువరించిన కీలక తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, అత్యున్నత న్యాయస్థానానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆశీర్వదించండి...అభివృద్ధి చేస్తా

## -ఎదునూరి రమేష్



తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్,ఫిబ్రవరి 01: స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎదునూరి రమేష్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కడియం శ్రీహరి, కడియం కావ్య ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని, ఆశీర్వదిస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తానని ఆయన ఓటర్లను కోరారు. మోడల్ కాలనీ, రజక సంఘం, ముదిరాజ్, కురుమ సంఘం ప్రాంతాలు, బస్టాండ్, శ్రీవాణి గురుకులం, ఇందిరానగర్, రైల్వే కాలనీ, బస్టాండ్ మెయిన్ రోడ్‌లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎదునూరి రమేష్ మాట్లాడుతూ..."అందరి అభిమానాలతో మీ ముందుకు వచ్చాను. ఆదరిస్తే మీలో ఒకడిగా పనిచేస్తాను. పేదవాళ్లకే సేవ చేయడం నా లక్ష్యం. నేను కూడా పేద కుటుంబం నుంచే వచ్చాను. పేదల కష్టాలు, సుఖాలు నాకు తెలుసు" అని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు యాకూబ్ పాషా, కందికొండ కుమారస్వామి, పులి వినయ్, శేషుబాబు, బిక్షపతి, సుందర్ సింగ్, ట్యాంక్ కిషోర్, గట్టు రవి, పున్నారెడ్డి, డాక్టర్ సాంబయ్య, యాదగిరి, గోపగోని వెంకటేష్, లింగయ్య, లక్ష్మణ్ రాజు, రాఘవేంద్ర, ఎంకన్న, కౌశిక్, శ్రీధర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన యం.మనోజ్ గౌడ్



తెలుగు గళం న్యూస్/ ఫిబ్రవరి1: వరంగల్ జిల్లాపర్వతగిరి మండలం పరిధిలోని అన్నారం షరీఫ్ గ్రామంలో ఎస్.కె మెహరూన్ పెద్ద తండాలో భూక్యా యాకుబ్ పర్వతగిరి గ్రామంలో బోట్ల కనకయ్య మరణించగా వారి పార్థివ దేహానికి పూల మాల వేసి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలోఎం. మనోజ్ గౌడ్ తో పాటు మాజీ ఎంపీటీసీ కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె షబ్బీర్,ఎండీ పాషా,వంగల రవీందర్ కందికట్ల విజయ్,చిన్నపాక శ్రీనివాస్, రూప్ల నాయక్ సింగరపు రమేష్ ,బోట్ల మధు,జిల్లా శ్రీనివాస్,భాస్కర్,మండల నాయకులు గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సేవ చేసే అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం

## బిజెపి బలపరిచిన అభ్యర్థులు

## 8వ వార్డ్ అభ్యర్థిగా తిరుపతి సారయ్య

## 7వ వార్డ్ అభ్యర్థిగా తిరుపతి శ్యామ్ బరిలో



తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట/ఫిబ్రవరి 1: వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి పార్టీ నుండి తిరుపతి శ్యామ్ తిరుపతి సారయ్య బరిలో ఉన్నారు తిరుపతి శ్యామ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వర్ధన్నపేట పట్టణం ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయి. ముఖ్యంగా పిరంగడ్డ లో స్మశాన వాటిక కమ్యూనిటీ హాల్ లేదు నీటి సమస్య ఉంది కరెంటు స్తంభాల సమస్య ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి పట్టించుకోవడం లేదు నామమాత్ర ప్రభుత్వమే ఉచిత హామీలు అని చెప్పి ప్రజలకు న్యాయం చేయటం లేదు. బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందరికీ అందేలా నేను బాధ్యత తీసుకుంటాను ఆవాస్ యోజన కింద అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు చేయిస్తాను విద్యా వైద్యం డ్రైనేజీల సమస్య ఏ సమస్య ఉన్న పరిష్కారం చేస్తాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాను నేను బిజెపి అభ్యర్థిగా ఏడవ వార్డు నుండి బరిలో ఉన్నాను మీరు నన్ను ఆదరించి నన్ను గెలిపించండి సేవకుని లా కాకుండా సైనికునిగా పనిచేస్తాను మీకోసం అహర్నిశలు కష్టపడతాను ఎనిమిదవ వార్డు నుండి తిరుపతి సారయ్య బిజెపి అభ్యర్థిగా కార్పొరేటర్ గా బరిలో ఉన్నారు. ఈనెల ఫిబ్రవరి 11వ తేదీన జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థులు కోరారు.



# కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు నిరసనగా రోడ్డెక్కిన గులాబీ దళం

తెలుగు గళం న్యూస్/ ఫిబ్రవరి1వరంగల్ జిల్లా: పర్వతగిరి మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్. శ్రేణులు ధర్నా కార్యక్రమం నిర్వహించినారు. బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సీట్ విచారణ కి ఈరోజు హాజరు కావాల్సిందిగా నోటీసులు ఇచ్చిన సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ అదేశాల మేరకు పర్వతగిరి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు నేతృత్వంలో ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ..అక్రమ కేసులు పెట్టి కేసీఆర్ గారిని బీఆర్ఎస్ పార్టీని ప్రజలకు దూరం చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచనలో ఉందని కానీ తెలంగాణ సాధించిన నాయకుడు, అభివృద్ధి ప్రదాత ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉన్నాడని, కేసీఆర్ వెంట ప్రజానీకం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, ఏఎంసి మాజీ డైరెక్టర్ ఏకాంతం గౌడ్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్ గౌడ్,చీమల బిక్షపతి, మాజీ జడ్పీటీసీ మదాసి శైలజ సుధాకర్,మాజీ రైతు బంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, నూతన సర్పంచ్ లు ఏర్పుల శ్రీనివాస్, గుగులోతు భద్రమ్మ ఈర్య నాయక్,మాజీ ఎంపీటీసీ ఎస్ కే షాబీర్,ఉప సర్పంచ్ భూబ్బల మధుకర్,గుండారపు సతీష్ రావు, మాజీ సొసైటీ చైర్మన్ గంధం బాలరాజు, మండల నాయకులు చింతల శ్రీనివాస్, బొట్ల



మధుకర్,కొల్లూరి వెంకటేశ్వర్లు, పిండి వెంకటేశ్వర్లు మెరుగు వెంకటేశ్వర్లు,రంగు కుమార్ (ఫర్టిలైజర్ )మసాని వెంకట్, డెక్క అశోక్, బొట్ల భాస్కర్, రాపాక రాజశేఖర్, చింతపట్ల సునీల్, దూడ్డి మహేందర్, దొమ్మటి రాజు, సముద్రాల రాజయ్య,రాపాక మధు,బొట్ల శ్రీకాంత్ మండల నాయకులు యూత్ సోషల్ మీడియా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రగతి పథంలో దూసుకెళ్లే బడ్జెట్

## మరిపెడ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్--2026 దేశాన్ని వికసిత భారత్ దిశగా మరింత వేగంగా ముందుకు నడిపించే స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను అందించిందని మరిపెడ మండల మాజీ అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్ పేర్కొన్నారు. సందర్భంగా బింగి రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో పేద, మధ్యతరగతి, రైతు, యువత, మహిళలు, పారిశ్రామిక రంగం అన్నింటికీ సమతుల్య ప్రాధాన్యం ఇవ్వడం బీజేపీ ప్రభుత్వ సంకల్పాన్ని చాటిచెప్పిందన్నారు. ప్రజలపై భారం తగ్గించేలా అవసరమైన మందులు, ఆరోగ్య సేవలకు సంబంధించిన ధరలను తగ్గించడం ద్వారా 'ఆరోగ్య భారత్' లక్ష్యానికి బలమైన అడుగు వేయబడిందని తెలిపారు. ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే నిర్ణయమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకైన పారిశ్రామిక రంగం, ఎంస్ఎంఈ లు, స్టార్టప్స్‌కు ఊతమిచ్చే విధంగా నిధుల కేటాయింపులు, అలాగే స్కిల్ డెవలప్మెంట్, నూతన సాంకేతిక విద్య, ఉద్యోగావకాశాల సృష్టిపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా యువతకు భవిష్యత్తు భరోసా కల్పించిందన్నారు.

అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అనేక కీలక రంగాల్లో కేంద్రం మద్దతు కొనసాగించడం, మౌలిక వసతులు, రవాణా, పరిశ్రమలు, విద్య రంగాల్లో నిధులు కేటాయించడం రాష్ట్ర పురోగతికి దోహదపడుతుందన్నారు.

మొత్తంగా ఈ బడ్జెట్ రాజకీయ లాభాల కోసం కాకుండా, దేశ దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యంగా రూపొందించిన గ్రోత్ బడ్జెట్ అని, వికసిత భారత్-2047 సంకల్పాన్ని సాకారం చేసే దిశగా మరో మైలురాయిగా నిలుస్తుందని బింగి రమేష్ యాదవ్ పేర్కొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో ఇటీవల వివిధ గ్రామాల్లో జరిగిన మరణ సంఘటనల నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న మృతుల కుటుంబాలను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా రేగొండ మండలం పొనుగల్లు గ్రామానికి చెందిన అయిత కిషోర్ తల్లి అయిత రమాదేవి మృతికి సంబంధించి, వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్, మాజీ బూత్ అధ్యక్షులు చెవుల రాజు,మండల నాయకులు మేడిపల్లి భద్రయ్య, గాదె రమేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే రేగొండ మండలం నాగుర్లపల్లి గ్రామానికి చెందిన పోశాల రవి తల్లి పోశాల లక్ష్మి నాలుగు రోజుల క్రితం మృతి చెందగా,వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.అదే విధంగా మడ్తపెల్లి గ్రామానికి చెందిన సూర వేణు తండ్రి సూర నర్సయ్య తొమ్మిది రోజుల క్రితం మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఇంకా రేగొండ మండలం లింగాల గ్రామానికి చెందిన అడ్డగట్ల సరోజన వారం రోజుల క్రితం మృతి చెందగా,వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అలాగే కొడవటంచ గ్రామానికి చెందిన బీజేపీ బూత్ అధ్యక్షులు పులుసు సతీష్ తమ్ముడు పులుసు తిరుపతి మూడురోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన మండల ఓదెలు ఐదు రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు.దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన నిరటి సాంబయ్య గారి కుమారుడు ఆరు రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబాన్ని, అలాగే అదే గ్రామానికి చెందిన చెలుకాని ఓదెలు ఐదు రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బీజేపీ బూత్ అధ్యక్షులు జన్నుతుల రాజు, వార్డు సభ్యులు పెరబోయిన భాస్కర్, బోయిని భద్రయ్య,దేవేంద్ర చారి, కనిపర్తి ఉపసర్పంచ్ గుర్రం రమేష్, పూజారి పోశాలు, బసికల సంపత్, దొంగల కుమార్, మోత్రి రవి, సూర రఘు, శ్రీహరి సార్, సింగరి విజేందర్, పులుసు రాజేష్, సాంబయ్య తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెన్నంపల్లి పాపన్న మాట్లాడుతూ, మృతుల కుటుంబాలకు బీజేపీ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని, బాధను పంచుకోవడమే మానవత్వమని పేర్కొన్నారు.





# ఐ.ఎన్.టి.యు.సి ముఖ్య కార్యకర్తల సమావేశం





సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి01(తెలుగుగళం)న్యూస్:సత్తుపల్లి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిలు ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర కమిటీ నాయకులు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , రీజినల్ జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్ , జాయింట్ జనరల్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి ఉద్యోగులకు 1.25 కోట్ల రూపాయల ప్రమాద బీమా , ఉద్యోగుల పిల్లల డిపెండెంట్ ఉద్యోగ వయోపరిమితి 35 సంవత్సరముల నుండి 40 సంవత్సరం వరకు పెంపు , సింగరేణిలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు పండుగ అడ్వాన్స్ ఇప్పించామని , కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రమాద బీమా , సింగరేణిలో 2539 ఉద్యోగాల భర్తీ చేయడం , 798 ఎక్స్టర్నల్ పోస్ట్ లు ఉండగా , 1741 కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వటం జరిగిందని తెలియజేశారు. ఐఎన్టియుసి యూనియన్ సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల, ఉద్యోగుల అలవెన్స్ లపై ఆదాయ పన్ను రద్దు చేపించే విధంగా పనిచేస్తుందని. తెలియజేశారు. రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో గుర్తింపు సంఘంగా గెలుపు సాధిస్తుందని తెలియజేశారు.ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సంస్థ పరిరక్షణ ఉద్యోగుల సంక్షేమం, ఉద్యోగుల నూతన హక్కుల సాధనలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం , సెంట్రల్ కమిటీ నాయకులు రావి నాగేశ్వరరావు , అభిషేక్ , రామారావు ఫిట్ సెక్రటరీ , జేవిఆర్ ఓసి , బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , బాలాజీ ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి , నాగేష్ పిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐఎన్టియుసి బ్రాంచ్ కమిటీ నాయకులు , ముఖ్య నాయకులు , కార్యకర్తలు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రేగొండ మండల కేంద్రంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

## రావులపల్లిలో సైడ్ కాలువల శుభ్రత,చేతిపంపుల మరమ్మతులు ప్రారంభం






తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో రేగొండ గ్రామ సర్పంచ్ శ్రీమతి వానరాసి మౌనిక అంజి ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా రేగొండ మండలం రావులపల్లి గ్రామంలో సైడ్ కాలువలను శుభ్రం చేయడంతో పాటు, చెడిపోయిన చేతిపంపుల మరమ్మతు పనులను ఈరోజు ప్రారంభించారు.గ్రామంలోని ప్రధాన రహదారులు, లోపలి వీధుల వెంట పేరుకుపోయిన మురుగు, చెత్తను జేసీబీ యంత్రాల సహాయంతో తొలగిస్తూ కాలువలను పూర్తిగా శుభ్రం చేశారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి నిల్వలు ఏర్పడకుండా చర్యలు చేపట్టడంతో పాటు, ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చేతిపంపులను రిపేర్ చేయించారు.గ్రామపంచాయతీ కమిటీ నిర్ణయం మేరకు ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని రావులపల్లి గ్రామంలో రెండు రోజులలో పూర్తిచేసి,అనంతరం గడిపల్లి గ్రామంలో నిర్వహించి,ఆ తర్వాత రేగొండ గ్రామంలో పూర్తిస్థాయిలో శుభ్రత పనులు చేపట్టాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వానరాసి మౌనిక అంజి మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధిలో పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఉందని,పరిశుభ్రమైన వాతావరణం ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు గ్రామపంచాయతీ తీసుకుంటున్న చర్యలకు గ్రామ ప్రజలంతా సహకరించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, పారిశుధ్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చేపట్టిన ఈ చర్యలను గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ,గ్రామపంచాయతీకి కృతజ్ఞతలు తెలిపారు.

# భూపాలపల్లి జిల్లాలో నెల రోజుల పాటు కఠిన నిషేధాజ్ఞలు

## ఫిబ్రవరి 1 నుంచి 28 వరకు 30, 30(ఎ) పోలీస్ యాక్ట్ అమలు

## అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు నిషేధం- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా ప్రజల ప్రాణ,ఆస్తి రక్షణే లక్ష్యంగా భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీస్ యాక్ట్--1861ను కఠినంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ ప్రకటించారు.ఈ నిషేధాజ్ఞల అమలులో భాగంగా, పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు,నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించడం పూర్తిగా నిషేధించబడిందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా లేదా ప్రజా ఆస్తులకు నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను సహించేది లేదని ఆయన హెచ్చరించారు.అనుమతి లేకుండా నిషేధిత కార్యక్రమాలు నిర్వహించినా, శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు చేసినా, సంబంధిత వ్యక్తులు, సంస్థలు లేదా రాజకీయ పార్టీలపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తేల్చిచెప్పారు.ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి జిల్లా వ్యాప్తంగా శాంతియుత వాతావరణాన్ని కొనసాగించాలని కోరారు.ఇక భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో, ఇతర వ్యక్తులు, రాజకీయ పార్టీలు లేదా ప్రజాప్రతినిధులను కించపరిచే వ్యాఖ్యలు చేయడం, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం, సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర పోస్టులు, వీడియోలు, సందేశాలు ప్రచారం చేయడం చట్టవిరుద్ధమని జిల్లా ఎస్పీ స్పష్టంగా హెచ్చరించారు.అటువంటి చర్యలకు పాల్పడిన వారిపై ఎలాంటి మినహాయింపులు లేకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్‌తో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించిన అన్ని నిబంధనలను కఠినంగా అమలు చేయడం జరుగుతుందని, ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన కర్తవ్యమని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ పేర్కొన్నారు.

# కేసీఆర్‌పై రాజకీయ వేధింపులు ఆపాలి - బీఆర్ఎస్ ఆందోళన

## రేగొండ మండలం కేంద్రంలో నల్లజెండాలతో నిరసన,ధర్నా,రాస్తారోకో





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: తెలంగాణ ఉద్యమ సారథి,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేగొండ మండల కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి , వరంగల్ జిల్లా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ మరియు బీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో పరకాల వయా భూపాలపల్లి ప్రధాన రహదారిపై నల్లజెండాలతో ధర్నా, రాస్తారోకో నిర్వహించి, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేసీఆర్ కి సిట్ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఇవన్నీ ప్రజల దృష్టిని మళ్లించేందుకు చేపట్టిన రాజకీయ డ్రామాలేనని నాయకులు విమర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, రైతుబంధు, రైతు భరోసా వంటి హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో నోటీసులు, విచారణల పేరుతో కాలం గడుపుతోందని అన్నారు.ఆధారాలు లేని ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరుతో రాజకీయ వేధింపులకు పాల్పడుతూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మండిపడ్డారు. నోటీసుల పేరుతో ఇబ్బందులు పెట్టాలని చూస్తే బీఆర్ఎస్ శ్రేణులు ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడం అంటే తెలంగాణ నేలను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమ కాలంలో ఎన్నో కేసులు,నిర్బంధాలు ఎదుర్కొన్నామని గుర్తు చేస్తూ,ఎన్ని అక్రమ కేసులు పెట్టినా,ఎన్ని నోటీసులు ఇచ్చినా భయపడేది లేదని తెలిపారు.తెలంగాణ ప్రజల తరఫున పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేస్తూ "జై తెలంగాణ.. జై కేసీఆర్" నినాదాలతో నిరసనను ఉధృతం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అంకం రాజేందర్, హింగె మహేందర్ జీ, మాధడి కరుణాకర్ రెడ్డి, సామల పాపిరెడ్డి, పత్తి బుచ్చిరెడ్డి,బండి రమేష్,గంజి రజినీకాంత్, పేరాల ప్రశాంత్, దాట్ల రాజేందర్, బిక్య నాయక్,జామలాపురం మోహన్ రావు, పసుల అశోక్,సర్పంచ్‌లు,మాజీ సర్పంచ్‌లు,ప్రజాప్రతినిధులు,గ్రామశాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, యూత్ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు సిట్ నోటీసులు రాజకీయ కక్ష సాధింపే

-బీఆర్ఎస్ మండిపాటు

కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి యత్నం



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కొత్తపల్లి గోరి: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి యత్నం చేసి నిరసన వ్యక్తం చేశారు.మండల పార్టీ అధ్యక్షుడు హమీద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ కు పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు.సిట్ నోటీసులు పూర్తిగా ప్రజల దృష్టిని మళ్లించే కుట్రలో భాగమేనని, నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, రైతు భరోసా, రైతు బోనస్ వంటి హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని మండిపడ్డారు.అనంతరం టౌన్ అధ్యక్షుడు రఘుసాల తిరుపతి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన నాయకుడు కేసీఆర్‌పై ఇలాంటి చర్యలు ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలపై నోటీసుల పేరుతో రాజకీయ నాటకాలు ఆడుతోందని విమర్శించారు.ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగంటి శ్రీనివాస్, గండ్ర యువసేన నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సర్పంచ్ నిమ్మల శంకర్, గండ్ర యువసేన మండల అధ్యక్షుడు సూధనబోయిన సుమన్, కొత్తపల్లి సర్పంచ్ జవ్వాజి రమేష్, సీనియర్ నాయకులు మారబోయిన ధనుంజయ్, నిజాంపల్లి ఉపసర్పంచ్ వర్ధినేని రాజేశ్వర్ రావు, సుల్తాన్‌పూర్ ఉపసర్పంచ్ కమలాకర్, వివిధ గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

## బాల్య స్నేహితుల సేవా దృక్పథం



తెలుగు గళం న్యూస్, గార్ల/ ఫిబ్రవరి 01, మహబూబాబాద్ జిల్లా: స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అన్న పదానికి సార్ధకత చేకూర్చుతూ బాల్య మిత్రులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. గార్ల మండలం రాంపురం గ్రామానికి చెందిన నందగిరి కృష్ణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ అకాల మృతి చెందాడు. మృతుని కుటుంబానికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో కృష్ణ బాల్య స్నేహితులు అందరూ ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా స్నేహితులందరూ కలిసి తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించి సుమారు 32,000 రూపాయలు సేకరించి మృతుని కుటుంబానికి అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. తమ తోటి స్నేహితులు ఆర్థిక సహాయాన్ని అందించడంతో మా కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. మేడి రమేష్ కత్తి రామకృష్ణ ఎస్ కే సలీం, వీరబత్తిని రాము జింక రవి తల్లూరి కొండలరావు కొండల్ తాటికొండ శ్రీధర్ వెంగలి వేణు, గజ్జి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 న పని బంద్: మేడికొండ”




ఖమ్మంజిల్లా, ఫిబ్రవరి 01(తెలుగు గళం) న్యూస్:ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండల బిల్డింగ్ వర్కర్ యూనియన్ కమిటి ఆదివారం సమావేశం జరిగింది.సమావేశంలో బిల్డింగ్ వర్కర్స్ ఖమ్మంజిల్లా సహాయ కార్యదర్శి మేడికొండ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఫిబ్రవరి 12 న అఖిల భారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న దేశ వ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికులందరూ లేబర్ కోడ్లు రద్దు కోరుతూ పనులు బంద్ చేసి నిరసన ప్రదర్శనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.గ్రామాలలో,పని ప్రదేశాలలో విస్తృత ప్రచారం చేయాలని కార్మికులు తమ కుటుంబ సభ్యులతో పాల్గొనేలా చేయాలని సూచించారు.ఈ సమావేశంలో:మండల అధ్యక్షులు పద్దిశాల శేషయ్య, కార్యదర్శి హుస్సేన్,వర్కింగ్ ప్రెసిడెంట్ పందిరి శీను, ఉపాధ్యక్షులు చారి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతుంటే ఫేక్ యూనివర్సిటీలతో అడ్మిషన్స్ చేస్తున్న ఫేక్ కన్సల్టెన్సీలు

- కార్పొరేట్,ప్రైవేట్ ఫేక్ యూనివర్సిటీల అడ్మిషన్స్ ను అడ్డుకున్న వామపక్ష విద్యార్థి,యువజన సంఘాలు
- ఫేక్ యూనివర్సిటీల,కన్సల్టెన్సీ లపై నిర్వాహకులపై క్రిమినల్ కేసులు పెట్టాలి
- ఫేక్ యూనివర్సిటీల,కన్సల్టెన్సీ లతో అడ్మిషన్స్ నిర్వహిస్తే చూస్తూ ఊరుకోం.అడ్డుకుంటాం ఖబడ్దార్
- AISF,SFI,AIYF,PDSU,జార్జిరెడ్డి PDSU, ఐసా వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల నేతల హెచ్చరిక
- పోరాట ఫలితంగా విద్య మహోత్సవ్ పేరుతో జరిగిన వివెంట్ నిలిపివేత,నిర్వాహకులు అరెస్ట్





తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం/ ఫిబ్రవరి 01, ఖమ్మం జిల్లా : ఇంటర్మీడియట్ విద్యార్ధులకు,తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి ఇంజినీరింగ్,నీట్ అడ్మిషన్ల కోసం ఫేక్ యూనివర్సిటీలతో ఫేక్ కన్సల్టెన్సీతో కార్పొరేట్,ప్రైవేట్ యూనివర్సిటీలు అడ్మిషన్స్ చేస్తున్నారని విద్యార్దులు తల్లితండ్రులు మోసపోవొద్దని అలా అడ్మిషన్స్ నిర్వహిస్తే చూస్తూ ఊరుకోం అన్ని వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల నేతలు ఇటుకల.రామకృష్ణ,తుడుశీ.ప్రవీణ్,చింతల.రమేష్,జి.మస్తాన్,జెమ్మి.అశోక్, మందా.సురేష్,లక్ష్మణ్ లు హెచ్చరించారు. స్థానిక ఖమ్మంలో బైపాస్ రోడ్డు ప్రక్కన దోరేపల్లి కన్వెన్షన్ హాల్ లో ఇంజినీరింగ్, నీట్ అడ్మిషన్ల కోసం ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇతర రాష్ట్రాల ఫేక్ యూనివర్సిటీలతో,ఫేక్ కన్సల్టెన్సీలతో నిర్వహించిన విద్య మహోత్సవ్ పేరుతో నిర్వహించిన కార్యక్రమాన్ని వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో అడ్డుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పోలీసులకు,సంఘాల నేతలకు తీవ్ర వాగ్వాదం జరిగింది.గేట్లు నెట్టుకుని పోయి వివెంట్ బ్యానర్లను, కటౌట్ లను చించివేయడం జరిగింది.

# సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తుంది

- సిట్ విచారణ తో కేసీఆర్ ను పిలవడంతో నిరసనగా
- భారీ బైక్ ర్యాలీతో శాంతియుత నిరసన ర్యాలీ
- రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యం
- బిఆర్ స్ కార్యకర్తలకు, నాయకులకు కాంగ్రెస్ భాకి కార్డుల పంపిణీ





తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని సిట్ విచారణ పేరుతో ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నారంటూ నేడు రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత ఆందోళనలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు భారీ బైక్ ర్యాలీని,నల్ల బ్యాడ్జీలతో శాంతియుత నిరసన ర్యాలీని తీసి నిరసన తెలియజేసిన డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డిఎస్ రెడ్యానాయక్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జి రాకేష్ రెడ్డి తో కలిసి మరిపెడ పట్టణ కేంద్రం లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు,ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధకుడు తెలంగాణ స్వాప్నికుడు కేసీఆర్ కి రేవంత్ రెడ్డి ప్రభుత్వం,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము కుట్టపూరితంగా నోటీసు పంపించి విచారణ పేరుమీద అవమానాలకు గురి చేసింది అన్నారు,కుంభకోణాల్లో మునిగిపోయిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వాటి నుంచి తప్పించుకునేందుకు రోజురోజుకు కొత్త కొత్త నాటకాలకు తెరలేపుతోంది అన్నారు,కాంగ్రెస్ పార్టీ కుట్రపూర్వతంగా కెసిఆర్ కి నోటీసు పంపించి తెలంగాణ ప్రజలకు రోజుకో సినిమా చూపిస్తున్నారు,ఒక్క హామీ నెరవేర్చలేని వాళ్ళ మున్సిపల్ ఎన్నికల్లో భూస్థాపితం చేస్తాం అని తెలిపారు,కాంగ్రెస్ పార్టీ రాజకీయాలని మలినం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి.ఇవ్వాళ నల్ల బ్యాడ్జి లతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలుపడం జరిగింది,కాంగ్రెస్ పార్టీ చేసిన కుంభకోణాలను కోర్టు స్వయంగా విచారణకు ఆదేశించినప్పటికీ, ఆ విచారణను ఎదుర్కొనే ధైర్యం లేక కాంగ్రెస్ పార్టీ నాయకులు వెనక్కి తగ్గడం ప్రజలకు అన్నీ అర్థమవుతున్న విషయమే అన్నారు,నిజాలు బయటకు వస్తాయన్న భయంతోనే విచారణకు దూరంగా ఉండే ప్రయత్నం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ స్పష్టంగా భావిస్తోంది అన్నారు,అర్ధరాత్రి వేళల్లో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, కార్యకర్తలను బెదిరించడం వంటి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు,ఈ తరహా భయభ్రాంతుల రాజకీయాలకు బిఆర్ఎస్ పార్టీ భయపడేది లేదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు చివరి వరకు పోరాడుతుందని స్పష్టం చేస్తున్నాము.







మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు స్థిరమైన పాలన, అభివృద్ధి, సంక్షేమం తప్పకుండా అందుతుందని మరోసారి స్పష్టం చేసారు,ప్రజలే మా బలం, ప్రజలే మా ఆశ్రయం అన్న నమ్మకంతో ముందుకు సాగుతున్నాము అన్నారు,కాంగ్రెస్ పార్టీని జరుగుతున్నటువంటి మున్సిపల్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి కేసీఆర్ గౌరవాన్ని నిలబెట్టాలని మరిపెడ మున్సిపాలిటీ ప్రజలను కోరుతున్నాను అన్నారు, ఇల్లు, ఇల్లు తిరిగి బాకీ కార్డు పంపిణీ చేయాలని పిలుపునిచ్చారు, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలను ఓటర్లకు ప్రజలకు తెలియజేయాలని తెలిపారు మున్సిపాలిటీ ఎన్నికలలో 15 వార్డులకు గాను 15 వార్డులను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవాలని మరిపెడ గడ్డపై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు నాయకులకు అభ్యర్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, సీనియర్ నాయకులు రామడుగు అచ్యుతరావు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వరరావు,మాజీ ఎంపీపీ గడ్డం వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ రవీందర్,గుగులోత్ రాంబాబు,సీనియర్ నాయకులు గాదె అశోక్ రెడ్డి,సర్పంచ్ అయుబ్ పాషా,కేసముద్రం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాంపల్లి రవి గౌడ్, ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు అజ్మీరా రెడ్డి,గంధసిరి కృష్ణ,మాజీ సర్పంచ్ రాంపెల్లి అబ్బయ్య గౌడ్,మాజీ సర్పంచ్ దుస్సా నర్సయ్య,బోడ భాస్కర్,కొమ్ము చెంద్రశేఖర్,మాజీ ఎంపీటీసీ కొమ్ము నరేష్,గోల్కొండ వెంకన్న, పేపర్ శ్రీనివాస్,పులుసు చిరంజీవి,మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ ఎంపీటీసీ లు,మాజీ కౌన్సిలర్లు, బిఆర్ స్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిట్ విచారణ పేరుతో కెసిఆర్ పై రాజకీయమా సిగ్గుచేటు..!





ఖమ్మం జిల్లాబ్యూరో,ఫిబ్రవరి01(తెలుగు గళం)న్యూస్:బిఆర్ఎస్ వ్యవస్థాపకులు కేసీఆర్ ని సిట్ విచారణ పేరుతో రాజకీయ వేధింపులకు గురిచేయడం తగదని ఖమ్మంజిల్లా కూసుమంచి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వేముల వీరయ్య మండిపడ్డారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి వేముల మట్లాడుతూ సిట్ పేరుతో కేసీఆర్ పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని స్పష్టం చేశారు.అట్టి విధానాలను వ్యతిరేకరిస్తూ భారీ ర్యాలీని చేపట్టారు.పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు.రేవంత్ రెడ్డి రాజకీయ కుటీల విధానం నశించాలి అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదిస్తూ పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో:కూసుమంచి మండల బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ కార్యదర్శి ఆసిఫ్ పాషా,జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న, మాజీ జెడ్పిటిసి రామచంద్రనాయక్ సర్పంచులు బానోత్ బిక్షం నాయక్ , బానోత్ మహేష్,కొలిశెటి శ్రీను,దాట్ల సతీష్ ఉప సర్పంచులు జానయ్య, రామ్మూర్తి,జవాజీ లావణ్య, మాజీ సర్పంచులు బానోత్ కిషన్ నాయక్ ,కాసాని సైదులు,కుంభం రామ-కిరణ్ రెడ్డి జక్కుల వెంకటేశ్వర్ల,మాజీ ఎంపిటిసిలు జర్పల బాలాజీ నాయక్,ఉడుగుస్వాతి వెంకటేశ్వర్లు సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ మహిళా అధ్యక్షురాలు అలివేలమ్మ గ్రామ శాఖ వడ్త్యా సైదులు, సంద్ర బజార్,లింగయ్య శీలం శంకర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,బొక్క వెంకట నరసింహారెడ్డి దొంగరి శ్రీనివాసరావు లక్ష్మారెడ్డి,గోపి రాము,రంజాన్ అద్దంకి ఉపేంద్ర చారి, నరసింహ నలగంటి నాగేశ్వరరావు ఆడేపు సతీష్ భారీ రమేష్,వీరస్వామి బుర్ర శీను లక్ష్మీ నారాయణ,చాంప్ల జగిత్యా నాయక్, సుధీర్,శ్రీను చోటి నాయక్ గోపి వడ్త్యా రాజేష్, బానోత్ వీరన్న ,సేటియా రవి,కుమార్ నాగేశ్వరరావు దాసరి వెంకన్న,బొలికొండ వెంకన్న దామళ ఉపేందర్, మంద నాగులు వీరబాబు కార్యకర్తలు స్థానిక నాయకత్వం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరాలి : మంత్రి కొండా సురేఖ

**ప్రభుత్వ పథకాలే అస్త్రాలుగా ప్రజల్లోకి వెళ్లండి**

**ఐక్యతతోనే విజయం సాధ్యం..ఏదులాపురం సన్నాహక సభలో పిలుపు**




ఖమ్మం,జిల్లాబ్యూరో,ఫిబ్రవరి01(తెలుగుగళం)న్యూస్:ఖమ్మంజిల్లా పరిధిలోని ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల సమరంలో కాంగ్రెస్ శ్రేణులు సైనికుల్లా కదలాలని, సంక్షేమ పథకాలను ఆయుధాలుగా చేసుకుని ప్రతి ఇంటి గడపను తట్టాలని రాష్ట్ర దేవాదాయ,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురం టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి అధ్యక్షతన జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. మున్సిపల్ ఎన్నికల క్షేత్రంలో పార్టీ జెండా రెపరెపలాడడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

ఐక్యమత్యమే మహాబలం

అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసం పోటీ ఉండటం సహజమని, అయితే పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ఐక్యంగా ముందుకు సాగాలని మంత్రి సూచించారు. మున్సిపాలిటీలోని 32 వార్డులకు గాను కాంగ్రెస్ నుంచి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు బరిలో నిలవడంపై ఆమె స్పందిస్తూ, మనలో మనమే కొట్లాడుకుంటే మూడో వ్యక్తి గెలిచే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. నేతలు చొరవ తీసుకుని అభ్యర్థులందరినీ ఏకతాటిపైకి తేవడం అభినందనీయమని పేర్కొన్న మంత్రి, వార్డుకు ఒక్కరే అభ్యర్థి ఉండేలా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు.

ప్రజాక్షేత్రంలో సంక్షేమ విజయాలు

మున్సిపాలిటీలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులతో రూపొందించిన కరపత్రాన్ని మంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పెంపు వంటి పథకాలు ప్రతి కుటుంబానికి కొండంత భరోసా ఇచ్చాయని ఆమె గుర్తు చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సారథ్యంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ఇదే ఊపుతో మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుని ఆయనకు కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ప్రచార హోరుకు సర్వం సిద్ధం

సోమవారం ఉదయం నాటికి అభ్యర్థులందరికీ బి-ఫామ్‌లు అందజేస్తామని అప్పటి నుంచే ముమ్మర ప్రచారం మొదలుపెట్టాలని మంత్రి సూచించారు.వార్డుల్లో ఘన విజయం సాధిస్తేనే మున్సిపల్ ఛైర్మన్ పీఠం దక్కుతుందని, ఐక్యతతోనే అది సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో: రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నగర అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి,తుంబూరు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# యాగంలో పాల్గొన్న మంత్రి తుమ్మల దంపతులు



సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి01(తెలుగుగళం) న్యూస్:సత్తుపల్లి పట్టణంలోని రాజ్యశ్యామల యాగంలో ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు.సత్తుపల్లి శివారులో పెద్ద వంతెన వద్ద జరిగిన రాజ్యశ్యామల యాగంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సతీ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.లోక కళ్యాణం కోసం,పాడిపంటలు,పశువులతో విరాజిల్లాలనీ ఆకాంక్షిస్తూ యాగం నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో: సత్తుపల్లి ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి - సిఐటియు పిలుపు



తెలుగు గళం న్యూస్ హైదరాబాద్: వెంగళరావు నగర్ డివిజన్ సిఐటియు పిలుపు మేరకు ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ, వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని శిశు విహార్ స్టేట్ ఓం వద్ద సమ్మె కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జూబ్లీహిల్స్ కార్యదర్శి రాపర్తి అశోక్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కోడ్స్ ద్వారా ఉద్యోగ భద్రతను దెబ్బతీసి, కాంట్రాక్ట్ విధానాన్ని పెంచుతూ కార్మికులను అసురక్షిత పరిస్థితుల్లోకి నెట్టుతున్నారని విమర్శించారు.గ్రామీణ పేదలకు జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే చర్యలను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. పని దినాలు తగ్గించడం, నిధులు కుదించడం ద్వారా గ్రామీణ కార్మికుల జీవన భద్రతను ప్రమాదంలో పడేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే, విద్యుత్ సవరణ బిల్లు ద్వారా విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించి ప్రజలపై భారాలు మోపే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించారు.వ్యవసాయం వ్యతిరేక విధానాలు, రైతు వ్యతిరేక బిల్లులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్మిక హక్కులు, ప్రజాస్వామ్యం, ప్రజల జీవన భద్రత పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ పోరాటంలో కార్మికులు, రైతులు, మహిళలు, ప్రజాసంఘాలు అన్నీ ఒక్కటై ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మహిళా నాయకులు శ్యామలీల, సుశీల, ఆదిలక్ష్మి, పద్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.- సిఐటియు

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించండి

**అధికారంలో ఉన్నశీ, అభివృద్ధి చేస్తున్నాం**

**పక్షపాత వైఖరి లేకుండా అర్హులకే పథకాలు అందిస్తున్నాం**

**మున్సిపాలిటీ ఎన్నికల సమన్వయ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**





తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: మహబూబాబాద్ జిల్లా పార్లమెంట్ పరిధిలో ని మున్సిపల్ ఎన్నికలకు స్థానిక శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అధ్యక్షతన ఏమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ జిల్లా పార్లమెంట్ సమన్వయకర్త గా తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ఇక్కడ 7 మున్సిపాలిటీ లు ఇల్లందు, డోర్నకల్ ,మరిపెడ, మహబూబాబాద్,కేసముద్రశీ,నర్సంపేట,ములుగు మున్సిపాలిటీ లు ఉన్నాయి అన్నారు,ఇక్కడ అన్ని మున్సిపాలిటీ లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలి అందుకోసం ఈ 10 రోజులు కష్టపడాలి అని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లను గెలించాలని లక్ష్యంతో ఐదుగురు శాసన సభ్యులు ,మంత్రి సీతక్క నలుగురు డీసీసీ అధ్యక్షులు ఇక్కడి నుండి ఉన్నారు,ఈ సందర్భంగా ఎన్నికల సమన్వయకర్త రాష్ట్ర మంత్రివర్యులు రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి మున్సిపాలిటీ లను కైవసం చేసుకోవాలని పిలుపునిస్తూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా వారు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చక ప్రజలు విసిగిపోయారు అన్నారు,ఒక్క డబుల్ బెడ్ రూం లు ఇవ్వలేదు,మేము నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం అన్నారు,అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇచ్చాం.దేశంలో ఎక్కడలేని విధంగా పేద బడుగు బలహీన వర్గాలకు సబ్బండ జాతులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.200 లోపు యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ సరఫరా చేస్తున్నాం.ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం అన్నారు,గత ప్రభుత్వం ప్రారంభించిన షాది ముబారక్,కళ్యాణ లక్ష్మి పథకాలు కొనసాగిస్తున్నాం అన్నారు,గ్రామీణ ప్రాంతాల్లో రైతు భరోసా,రైతు రుణమాఫీ, సన్న వడ్లకు 500 బోనస్ ,గిట్టుబాటు కల్పిస్తున్నాం.మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక పథకాలను తీసుకొచ్చింది అన్నారు,గ్రూప్ 1 నుండి గ్రూప్ 4 వరకు, ఎక్సైజ్ నుండి ఎండోమెంట్ వరకు పోలీస్ ,టీచర్ ఇలా 70 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం అన్నారు,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ బాకీ కార్డు అని వచ్చారు.. ఆయన ఆది మీరు చేసిన బాకీలుగా ప్రజలు తిరస్కరించారు అన్నారు,సర్పంచ్ ఎన్నికలు ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిమ్మల్ని తిరస్కరించారు.మేము అధికారంలో ఉన్నాం మమ్మల్ని ఆశీర్వదించారు. మీకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వాన్ని నడిపే బాధ్యత మాది అన్నారు,సర్పంచ్ ఎన్నికల్లో మమ్మల్ని ఆశీర్వదించిన మాదిరి మున్సిపల్ ఎన్నికలలో కూడా మమల్ని ఆశీర్వదించండి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు, పక్షపాత వైఖరి లేకుండా అర్హులకే పథకాలు అందిస్తున్నామన్నారు,మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు,ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంది అన్నారు,బిఆర్ స్ బీజేపీ దుష్ప్రచారాలను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీయాలి అన్నారు,ఫెడరల్ సిస్టమ్ లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కు అన్యాయం చేస్తుంది.. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ కి నిధులు కేటాయించి భారతదేశంలో అంతర్భమైన తెలంగాణ కి నిధులు ఎందుకు ఇవ్వలేదు అన్నారు,ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసేలా కుట్ర చేస్తున్నారు.. రాష్ట్రాల వాటా పెంచారు.. ఈ పథకం ఎత్తివేసే కుట్ర చేస్తున్నారు, డోర్నకల్,మరిపెడ మున్సిపాలిటీ ముఖ్యనేతలతో సమావేశం ఏర్పాటు చేశాం.. అందరూ కలిసి సమన్వయంతో ముందుకు పోవాలి అన్నారు,పార్టీ నిర్ణయమే తుది నిర్ణయం..ఆశపడడం లో తప్పు లేదు..టికెట్ అడగడం లో తప్పు లేదు అన్నారు,పార్టీ నుండి ఇతరులు నామినేషన్ వేసిన వారు 3 వ తేది లోపు నామినేషన్ ఉపసంహరించుకోవాలని,ప్రతిపక్షంలో ఉన్న నాయకులకు ఉనికి లేక కాంగ్రెస్ పార్టీ లోని నాయకులను ప్రలోభపెట్టాలని చూస్తున్నారు అన్నారు,పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కృషి చేయాలి అన్నారు,మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 మున్సిపాలిటీ లు కాంగ్రెస్ కైవసం చేసుకోవాలి.నేతలంతా సమన్వయం చేసుకొని వంద శాతం స్థానాలు గెలుచుకోవాలి అని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు,బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కృతనిశ్చయంతో మా ప్రభుత్వం పార్టీ కట్టుబడి ఉంది అని సర్పంచ్ ,స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం అయితే రావాల్సిన నిధులు ఆగిపోతున్నాయి.అందుకే ఎన్నికలకు వెళ్తున్నాం..

నిన్న ముఖ్యమంత్రి , పీసీసీ , ఏఐసిసి ఇంచార్జి తో జరిగిన మీటింగ్ లో బీసీ లకు 42 శాతం పైగా అక్కడ ఉన్న రిజర్వేషన్లు స్థానికంగా పార్టీ పరంగా కేటాయించాలని నిర్ణయం తీసుకున్నాం అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్,మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమల్లు,వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, గంధసిరి అంబరీష గౌడ్,గుండ గాని వెంకన్న గౌడ్,మాజీ కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,కాలం రవీందర్ రెడ్డి,టేకుల యాదగిరిరెడ్డి,సర్పంచ్ పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,నల్లు శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, అఫ్జల్,కుడితి నరసింహారెడ్డి,కుడితి గౌతంరెడ్డి, డోర్నకల్ మున్సిపాలిటీ ముఖ్య నాయకులు మరిపెడ మున్సిపాలిటీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి చాలా లాభదాయకం..

**కేంద్ర బడ్జెట్‌పై స్పందించిన సీఎం చంద్రబాబు**



ఏపీ న్యూస్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): పార్లమెంట్ సమావేశాల్లో ఆదివారం 2026-27 వార్షిక బడ్జెట్ ను కేంద్రం ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ బడ్జెట్‌పై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఆయన కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వల్ల ఆంధ్రప్రదేశ్ కు లాభం జరుగుతుందన్నారు. ఈ బడ్జెట్ అన్ని ప్రాంతాల అభివృద్ధికి దోహదం చేస్తుందని చెప్పారు. మూడు హైస్పీడ్ ట్రైన్ కారిడార్లతో రాష్ట్రానికి లాభం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలం లాభాలు అందించేలా బడ్జెట్ రూపొందించారని కొనియాడారు. టెక్నాలజీతో దేశంలో చాలా మార్పు వస్తాయన్నారు. ఏఐ టెక్నాలజీని మన దేశం శరవేగంగా అందిపుచ్చుకుంటోందని చెప్పారు. అరుదైన ఖనిజాలు వెలికితీయడం వల్ల ఏపీలో అభివృద్ధి త్వరగా సాధ్యమవుతుందని చంద్రబాబు తెలిపారు. అరుకు టూరిజం అభివృద్ధికి కేంద్రం తీసుకుంటున్న చర్యలు మంచి పరిణామమని పేర్కొన్నారు. సెమీ కండక్టర్ల రంగానికి ఐఎస్ఎమ్ 2.0 ఎంతో ఊతమిస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు.

# క్రీడల్లో భారత్ విశ్వరూపం.. పదేళ్ల లక్ష్యంతో 'ఖేలో ఇండియా మిషన్' ప్రారంభం




స్పోర్ట్స్ న్యూస్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ 2026 లో భారతదేశాన్ని క్రీడల రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టేందుకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రకటన చేసింది. గతంలో విజయవంతమైన 'ఖేలో ఇండియా' కార్యక్రమాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తూ, రాబోయే దశాబ్ద కాలంలో క్రీడా రంగాన్ని సమూలంగా మార్చే లక్ష్యంతో 'ఖేలో ఇండియా మిషన్' ను ప్రారంభిస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. క్రీడా రంగం కేవలం వినోదానికే పరిమితం కాకుండా, ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ అవకాశాలకు బలమైన వేదికగా నిలుస్తుందని ఆమె ఈ సందర్భంగా సభలో ప్రకటించారు.

ఈ ఖేలో ఇండియా మిషన్ ద్వారా అట్టడుగు స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి ప్రపంచ స్థాయి శిక్షణ అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. కోచ్‌లకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్ పరిశోధనలు, అత్యాధునిక మౌలిక సదుపాయాల కల్పన, నిరంతర క్రీడా పోటీల నిర్వహణపై ఈ మిషన్ ప్రధానంగా దృష్టి సారిస్తోంది. 2030 కామన్వెల్త్ గేమ్స్, 2036 ఒలింపిక్స్ ఆతిథ్యం కోసం భారత్ సిద్ధమవుతున్న తరుణంలో, ఈ 'ఖేలో ఇండియా మిషన్' క్రీడాకారుల తయారీలో కీలక పాత్ర పోషించనుంది.

# వరల్డ్ నెంబర్ వన్ సబలెంకకు షాక్.. ర్యాబకీనాదే ఆస్ట్రేలియన్ ఓపెన్



స్పోర్ట్స్ న్యూస్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): టెన్నిస్ స్టార్ ఎలీనా ర్యాబకీనా చరిత్ర సృష్టించింది. తన కెరీర్‌లో తొలి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ గెలుచుకుంది. మూడేళ్ల క్రితం మెల్‌బోర్న్‌లోని ఇదే స్టేడియంలో ఫైనల్‌లో తనను ఓడించిన వరల్డ్ నెంబర్ వన్ అరీనా సబలెంకపై ప్రతీకారం తీర్చుకుంది. శనివారం రాత్రి ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచులో చిట్టచివరకు సబలెంకను ఓడించి, తొలి ఆస్ట్రేలియన్ గ్రాండ్‌స్లామ్‌ను తన ఖాతాలో వేసుకుంది కజకస్తాన్ టెన్నిస్ స్టార్. మూడేళ్ల క్రితం తొలి రౌండ్ ఓడినా ఆ తర్వాత రెండు రౌండ్స్‌లో విజయం సాధించి ట్రోఫీ ఎగరేసుకుపోయిన సబలెంక.. ఈసారి కూడా మ్యాచ్‌ను అదే మాదిరి ప్రారంభించింది. తొలి రౌండ్‌లో 6-4తో ర్యాబకీనా విజయం సాధించింది.

అయితే రెండో రౌండ్లో పుంజుకున్న సబలెంక 6-4తో నెగ్గింది. నిర్ణయాత్మక మూడో రౌండ్‌లో ఇద్దరు ప్లేయర్లు నువ్వా నేనా అన్నట్లు పోరాడారు. మూడేళ్ల క్రితం చేసిన తప్పిదాలను రిపీట్ చేయని ర్యాబకీనా 6-4తో పైచేయి సాధించి టైటిల్ గెలుచుకుంది. పవర్‌ఫుల్ సర్వ్‌లకు పేరొందిన ర్యాబకీనా.. ఈ టోర్నీలో 47 ఏస్‌లు సంధించింది. ఫైనల్‌లో కూడా అద్భుతమైన ఏస్‌తో విజయం సాధించింది. వింబుల్డన్ 2022 తర్వాత ర్యాబకీనా నెగ్గిన రెండో గ్రాండ్‌స్లామ్ ఇదే కావడం గమనార్హం. గతేడాది కూడా ఫైనల్ చేరిన సబలెంక.. అప్పుడు మాడిసన్ కీస్ చేతిలో ఓటమిపాలైంది. ఇప్పుడు ర్యాబకీనా ముందు

# సొంత గడ్డపైనా ఫెయిల్, సంజుపై వేటు.. అతనికే ఛాన్స్



స్పోర్ట్స్ న్యూస్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): భారత స్టార్ ఆటగాడు సంజు శాంసన్ మరోసారి దారుణంగా విఫలమయ్యాడు. ఎన్ని అవకాశాలు ఇచ్చినా, సద్వినియోగం చేసుకోవడంలో విఫలమవుతున్నాడు సంజు. న్యూజిలాండ్ తో జరిగిన ఐదు టీ20 లో ఒక్కటంటే ఒక్క మ్యాచ్ లో కూడా సరిగ్గా ఆడలేదు. సూర్య కుమార్ యాదవ్ తో పాటు గౌతమ్ గంభీర్ కూడా వరుసగా చాన్సులు ఇచ్చేందుకే మొగ్గు చూపారు.కానీ సంజు ఆటలో ఎలాంటి మార్పు రాలేదు. శనివారం రోజు తిరువనంతపురం లో ఛాన్స్ వచ్చినప్పటికీ మరోసారి విఫలమయ్యాడు. న్యూజిలాండ్ తో చివరి టి20 మ్యాచ్ లో కేవలం 6 పరుగులు చేసి వికెట్ కోల్పోయాడు. ఓవరాల్ గా ఈ ఐదు టి20లో మొత్తం 50 పరుగులు కూడా సాధించలేకపోయాడు. దీంతో ప్రపంచ కప్ 2026 టోర్నమెంటులో సంజుకు తుది జట్టులో అవకాశం రాబోదు అంటూ చర్చ జరుగుతోంది. ఇషాన్ కిషన్ కు తుది జట్టులో అవకాశం వస్తుందని అంటున్నారు. దానికి తగ్గట్టుగానే ఈ సిరీస్లో ఇషాన్ అద్భుతంగా రాణించాడు.

# పాక్‌తో వరల్డ్ కప్ మ్యాచ్‌కు ముందు సచిన్ పెప్ టాక్



స్పోర్ట్స్ న్యూస్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): అండర్-19 క్రికెట్ వరల్డ్ కప్‌లో పాకిస్తాన్‌ను ఢీకొట్టేందుకు భారత జట్టు సిద్ధమవుతోంది. కొన్నిరోజుల క్రితం అండర్-19 ఆసియా కప్ ఫైనల్‌లో పాక్ చేతుల్లో భారత్ చిత్తుగా ఓడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో యువభారత జట్టుకు క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ పెప్ టాక్ ఇచ్చాడు. వీడియో కాల్‌లో కుర్రప్లేయర్లతో ముచ్చటించిన సచిన్.. ఒత్తిడిని ఎలా అధిగమించాలో చిట్కాలు చెప్పాడు. ఆయుష్ మాత్రే, వైభవ్ సూర్యవంశీ వంటి కుర్రాళ్లు సచిన్ మాటలను చాలా శ్రద్ధగా విన్నారు. సచిన్‌తో ఈ ఇంటరాక్షన్‌కు సంబంధించిన ఫొటోలను బీసీసీఐ సోషల్ మీడియాలో పంచుకుంది. 'కేవలం ఫిట్‌నెస్, టెక్నికల్ స్కిల్స్ గురించే కాకుండా.. ఎప్పటికప్పుడు మారే ఆటలో సుదీర్ఘకాలం కొనసాగాలంటే ఎలాంటి ఫోకస్ ఉండాలి? వంటి అంశాలను సచిన్ తన విలువైన అనుభవాలను కుర్రాళ్లతో పంచుకున్నారు' అంటూ బీసీసీఐ

# హైజంప్‌లో శంకర్‌కు గోల్డ్ మెడల్.. ఒలింపిక్ మెడలిస్టును ఓడించిన ఇండియన్!




స్పోర్ట్స్ న్యూస్, 01 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ఒలింపిక్ మెడలిస్టుకు భారత హైజంపర్ తేజస్విన్ శంకర్ షాకిచ్చాడు. ఒలింపిక్స్‌తోపాటు వరల్డ్ ఇండోర్ ఛాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్స్ నెగ్గిన షెల్బీ మెక్‌ఈవెన్‌ను డిలాస్ డాడ్స్ ఇన్విటేషనల్ 2026 టోర్నీలో శంకర్ ఓడించాడు. కన్సాస్‌లోని మాన్‌హటన్ వేదికగా జరిగిన ఈ టోర్నీలో 27 ఏళ్ల శంకర్ 2.26 మీటర్లతో గోల్డ్ మెడల్ కొట్టాడు. షెల్బీ 2.22 మీటర్లతో రెండో స్థానానికే పరిమితమయ్యాడు. మరో అమెరికన్ డెవిన్ లూడర్‌మిల్క్ కూడా 2.22 మీటర్లతో మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.

గత మూడేళ్లలో శంకర్ బెస్ట్ జంప్ కూడా ఇదే కావడం గమనార్హం. 2023 ఇండోర్ గ్రాండ్ ప్రిక్స్‌లో కూడా శంకర్ 2.26 మీటర్ల జంప్‌తో ఆకట్టుకున్నాడు. కామన్‌వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకంతో మెరిసిన శంకర్.. తొలి ప్రయత్నంలో 2.05 మీటర్లు జంప్ చేశాడు. ఆ తర్వాత వరుసగా 2.10 మీ, 2.14 మీ, 2.18 మీ, 2.22 మీటర్ల జంప్స్ చేశాడు. చివరి ప్రయత్నంలో 2.26 మీటర్ల జంప్‌తో అగ్రస్థానం సాధించాడు. కాగా, 2018లో 2.29 మీటర్ల జంప్‌తో శంకర్ జాతీయ స్థాయిలో రికార్డు నెలకొల్పాడు. ఆ తర్వాత పలుమార్లు 2.30 మీటర్లు జంప్ కోసం ప్రయత్నించినా విఫలమయ్యాడు.




# అందమైన బొమ్మలా ఉండటం నాకు ఇష్టం లేదు



నాగచైతన్య తో పెళ్లి తర్వాత దాదాపు మూడేళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్న శోభిత మళ్లీ 'చికటిలో' మూవీతో సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. ప్రస్తుతం ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతూ.. జనాలను మెప్పిస్తోంది. ఈక్రమంలో.. వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న శోభిత ఆసక్తికర విషయాలు పెంచుకుంటూ అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. పెళ్లి తర్వాత తన జీవితంలో వచ్చిన మార్పులపై మాట్లాడుతూ.. అక్కినేని నాగచైతన్యను పెళ్లి చేసుకున్నంత మాత్రాన తన కెరీర్ మారిపోలేదని శోభితా ధూళిపాళ స్పష్టం చేశారు. నాకు పెళ్లయి ఏడాది అవుతోంది, కానీ నా కెరీర్‌లో నేను సాధించినవన్నీ నా కష్టంతో వచ్చినవే. ఒక పెద్ద సినీ కుటుంబంలో కోడలిగా ఉన్నప్పటికీ, నా పనిని, నా ఫ్యామిలీని నేను ఎప్పుడూ కలపను అని చెప్పింది.

ఇంట్లో ఉన్నప్పుడు మా అత్తమామలను కేవలం కుటుంబ సభ్యులుగా మాత్రమే చూస్తాను కానీ, ఇండస్ట్రీ మనుషులుగా కాదని. భవిష్యత్తులో ఏం జరుగుతుందో తెలీదు కానీ, ప్రస్తుతానికి మాత్రం నా కెరీర్ నిర్ణయాలు నావే" అని తెలిపింది. ఇక సినిమాల ఎంపిక విషయంలో కూడా శోభిత తన రూటు మార్చుకున్నట్లు వెల్లడించింది. "చిత్రాల్లో కేవలం అలా వచ్చి పోయే అందమైన బొమ్మలా ఉండటం నాకు ఇష్టం లేదు. పాత్ర మంచిదైనా, చెడ్డదైనా.. కథను మలుపు తిప్పేలా ఉండాలి. హైదరాబాద్‌కు షిఫ్ట్ అయిన తర్వాత నాకు నా కెరీర్ మీద మరింత క్లారిటీ వచ్చింది. ఎవరి సపోర్ట్ లేకుండా ఆడిషన్స్ ఇచ్చి ఈ స్థాయికి వచ్చానని, ఒక పెద్ద ఫ్యామిలీతో బంధం ఏర్పడినంత మాత్రాన తన ఆలోచనలు మారవని" అని శోభిత తేల్చి చెప్పింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. నెటిజన్లు ఇవి శోభిత.. గ్లామర్ పాత్రలు చేస్తున్న హీరోయిన్ల గురించి చేసిందని అభిప్రాయపడుతున్నారు.

# అందరి ముందు పెళ్లాన్ని అడిగినట్టు అడిగారు




టాలీవుడ్‌లో వరుస సినిమాలతో దూసుకెళ్తున్న సెన్సేషన్ బ్యూటీ శ్రీలీల ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన 'ఉస్తాద్ భగత్ సింగ్' మూవీలో నటిస్తూ బిజీగా ఉంది. ఓ వైపు తెలుగు, తమిళ సినిమాలు చేస్తూనే మరోవైపు పబ్లిక్ ఈవెంట్స్‌లోనూ పాల్గొంటూ నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా, పల్నాడు జిల్లా నరసరావుపేటలోని ఓ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన 'జూబిలేషన్' ఫెస్ట్‌కు శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరయ్యింది. స్టేజ్‌పైకి అడుగుపెట్టినప్పటి నుంచే ఆమె ఎనర్జీతో కాలేజ్ మొత్తం ఉత్సాహంతో నిండిపోయింది. విద్యార్థులతో ముచ్చటిస్తూ, తన చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్న శ్రీలీల.. చిన్నప్పుడు నరసరావుపేటకు వచ్చిన విషయాన్ని గుర్తు చేసుకుంది. అలాగే ఒంగోలు తన అమ్మమ్మ, తాతయ్యల ఊరని చెప్పగానే స్టూడెంట్స్ అరుపులతో వేడుకను హోరెత్తించారు. చదువు ఎంత ముఖ్యమో, జీవితంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా ముందుకు సాగాలని ఆమె చెప్పిన మాటలు అక్కడున్న యువతను బాగా ప్రభావితం చేశాయి.

స్పీచ్ మధ్యలోనే, "మిమ్మల్ని చూసి అరిచి అరిచి నా గొంతే పోయింది" అంటూ నవ్వుతూ చేసిన కామెంట్ స్టేజ్‌ను మరింత హుషారుగా మార్చింది. అయితే ఆ సమయంలో కింద నుంచి కొందరు విద్యార్థులు "డాన్స్... డాన్స్ చేయాలి" అంటూ గట్టిగా అరవడంతో వాతావరణం ఒక్కసారిగా మారింది. కానీ శ్రీలీల ఏమాత్రం అసహనం చూపకుండా, చిరునవ్వుతోనే స్పందించింది "నిజంగా పెళ్లాన్ని అడిగినట్టు అడిగారు.. సరే డ్యాన్స్ చేద్దాం, రండి" అంటూ సరదాగా సమాధానమిచ్చింది. ఆమె మాటలకు స్టూడెంట్స్ ఫుల్ జోష్‌లోకి వచ్చారు. ఆ తర్వాత విద్యార్థులతో కలిసి శ్రీలీల వేసిన స్టెప్పులు ఫెస్ట్‌కే హైలైట్‌గా నిలిచాయి. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నెటిజన్లు "యూత్ క్రష్ అంటే ఇదే" అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. కాగా.. శ్రీలీల తమిళ స్టార్ హీరో ధనుష్ సరసన కూడా అవకాశం దక్కించుకుంది. ఆయన కెరీర్‌లో ప్రతిష్ఠాత్మకంగా రాబోతున్న 55వ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా చేస్తోంది. ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్నారు.

# 'స్వయంభూ' టీజర్ అప్డేట్ ఇచ్చిన నిఖిల్




యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ' షూటింగ్ చివరి దశకు చేరుకుంది. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా.. ఈ సినిమా టీజర్ అనౌన్స్‌మెంట్ ఈ వారంలోనే ఉంటుందని నిఖిల్ అధికారికంగా ప్రకటించాడు. అంతేకాకుండా, ఈ పరాక్రమవంతుడైన యోధుడి పాత్ర కోసం తాను గత రెండేళు ్లగా పడుతున్న కష్టాన్ని, శారీరక మార్పుల కోసం చేసిన త్యాగాలను వివరిస్తూ సోషల్ మీడియాలో ఓ స్పెషల్ వీడియోను షేర్ చేశాడు. ఈ చిత్రం కోసం నిఖిల్ ఎంతటి అంకితభావంతో పనిచేస్తున్నారంటే.. కఠినమైన డైట్ ఫాలో అవుతూ గత రెండేళ్లుగా తనకు ఇష్టమైన ఐస్‌క్రీమ్‌కు కూడా దూరంగా ఉన్నారట. తాజాగా కీలకమైన యాక్షన్ సీక్వెన్స్‌లు పూర్తి కావడంతో, చిత్ర యూనిట్ ఆయనకు ఐస్‌క్రీమ్ తినిపించారని కృతజ్ఞతలు తెలిపాడు. ఇక ఈ విషయం తెలుసుకున్న అభిమానులు షాక్ అవుతున్నారు. కాగా.. ఫిబ్రవరి 13న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమాలో సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. సునీల్, సుబ్బరాజు వంటి నటులు కీలక పాత్రలు పోషిస్తుండగా, కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. 'కార్తికేయ-2'తో నేషనల్ వైడ్ క్రేజ్ సంపాదించిన నిఖిల్, ఇప్పుడు 'స్వయంభూ'తో మరోసారి బాక్సాఫీస్ వద్ద మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారు. పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం, విజువల్స్ పరంగా హాలీవుడ్ స్థాయిలో ఉంటుందని ఇప్పటికే విడుదలైన పోస్టర్లు హింట్ ఇచ్చాయి. టీజర్ అనౌన్స్‌మెంట్ రాబోతుండటంతో అటు నిఖిల్ అభిమానులు, ఇటు సినీ ప్రేమికులు సోషల్ మీడియాలో ఈ సినిమా గురించి పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు.

# వెనక్కి తగ్గిన నాని

## 'ది ప్యారడైజ్' విడుదల వాయిదా




నేచురల్ స్టార్ నాని 'హిట్-3థర్డ్ కేస్' వంటి బ్లాక్ బస్టర్ హిట్ సినిమా తర్వాత చేస్తున్న భారీ ప్రాజెక్ట్ 'ది ప్యారడైజ్'. ఈ మూవీపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ చిత్రానికి నానికి 'దసరా'తో హిట్ ఇచ్చిన శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. వీరిద్దరి కాంబోలో రాబోతున్న రెండో ప్రాజెక్ట్ కావడంతో హైప్ క్రియేట్ అయింది. ఇక ఈ సినిమాలో నాని సరసన కోలీవుడ్ బ్యూటీ కయాదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. మోహన్ బాబు విలన్‌గా శికంజ మాలిక్ పాత్రలో కనిపించబోతున్నారు. నాని జడల్ పాత్రలో నటిస్తుండగా..శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం ఏకంగా ఎనిమిది భాషల్లో తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ, ఇంగ్లీష్, స్పానిష్, బెంగాలీ భాషల్లో విడుదల కాబోతుంది. అయితే ఈ సినిమా ఈ ఏడాది మార్చి 27న రిలీజ్ చేయబోతున్నట్లు ఇప్పటికే మూవీ మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ పలు కారణాల వల్ల వాయిదా పడినట్లు గత కొద్ది కాలంగా పలు పుకార్లు షికారు చేస్తున్నాయి. ఇదే రోజు రామ్ చరణ్ పుట్టినరోజు కావడంతో 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతోంది. కాబట్టి నాని సినిమాను వాయిదా వేసే ప్లాన్‌లో మేకర్స్ ఉన్నట్లు టాక్. తాజాగా, ఈ చిత్రం విడుదల తేదీకి సంబంధించిన వార్త ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నాని 'ది ప్యారడైజ్' సమ్మర్ స్పెషల్‌గా జూన్ 25న రిలీజ్ కాబోతున్నట్లు టాక్. ఇందులో నిజమెంత అనేది తెలియనప్పటికీ సమ్మర్‌ను క్యాచ్ చేసుకుని హిట్ కొట్టాలని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# కవలలకు జన్మనిచ్చిన రామ్‌చరణ్-ఉపాసన దంపతులు



మెగాస్టార్ చిరంజీవి ఇంట సందడి వాతావరణం నెలకొంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్-ఉపాసన దంపతులు కవల పిల్లలకు జన్మనిచ్చారు. ముందుగా ప్రకటించినట్లుగానే ఈ చరణ్ - ఉపాసన రెండోసారి తల్లిదండ్రులయ్యారు. ఈ జంటకు ఒక బాబు, ఒక పాప ఇద్దరు జన్మించారు. ఈ మేరకు మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు.

మెగాస్టార్ చిరంజీవి మరోసారి తాతయ్య అయ్యాడు. తాజాగా ఉపసన, రామ్ చరణ్ దంపతులు కవలలకు జన్మనిచ్చినట్లు స్వయంగా చిరంజీవి పోస్ట్ పెట్టి శుభవార్త అందించారు. ప్రస్తుతం తల్లి, బిడ్డలు ముగ్గురు ఆరోగ్యంగానే ఉన్నారని ఈ సందర్భంగా చిరు తన ట్వీట్ లో పేర్కొన్నారు. తమ కుటుంబంలోకి కొత్తగా ఇద్దరు సభ్యులు వచ్చారని.. ఈ విషయం చాలా సంతోషాన్ని ఇస్తోందని ఎమోషనల్ అయ్యారు. అలాగే, అభిమానులు తమ ఫ్యామిలీపై చూపించే ప్రేమ పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కాగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ దంపతులకు ఇప్పటికే క్లీం కారా జన్మించిన సంగతి తెలిసిందే. 2023 జూన్ 20వ తేదీన క్లీం కారా జన్మించారు.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.